ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
Publisher&Editor: 9391690609,Office :7893003409
aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/

www.aksharamtelugudaily.com
సుఖం అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
మంగళవారం 15 అక్టోబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 203 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ
CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## రాగల ఐదురోజులు వర్షాలు



# కొడంగల్.. దశ తిరిగేలా

**సొంత నియోజకవర్గంపై రేవంత్ దృష్టి.. రూ.4,358 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం**




కొడంగల్, అక్టోబరు 14: రాష్ట్రంలో వెనకబడిన ప్రాంతంగా ఉన్న కొడంగల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు. మాజీ సీఎంలు ప్రాతినిథ్యం వహించిన గజ్వేల్, కుప్పం, పులివెందులను తలదన్నేలా సొంత నియోజకవర్గాన్ని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించారు. అందు కోసం కదా(కొడంగల్ అర్బన్ డెవల్‌పమెంట్ అథారిటీ) ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రగతికి శ్రీకారం చుట్టారు. కొడంగల్‌లో మెడికల్, ఇంజనీరింగ్, ఐటీఐ కళాశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, పరిశ్రమలు, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల ఏర్పాటుకు రూ.4,358.65 కోట్లు విడుదల చేశారు. వాటితో ఇప్పటికే పలు పనులు ప్రారంభం కాగా, కొన్ని టెండర్ దశలో ఉన్నాయి. నియోజకవర్గ పరిధిలోని రోడ్ల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారు. కొడంగల్, కోస్గి మునిసిపాలిటీల అభివృద్ధికి అదనంగా రూ.400 కోట్లు మంజూరయ్యేందుకు సిద్ధంగా ఉన్నాయి. పలు అభివృద్ధి పనులకు ఫిబ్రవరి 21, 2024న సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులతో కలిసి కోస్గిలో శంకుస్థాపన చేశారు. కృష్ణా-వికారాబాద్ రైల్వే లైన్ సర్వేతో ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక నెరవేరేందుకు అడుగు పడింది.



## త్వరలోనే మంత్రివర్గ విస్తరణ

**కులగణన తర్వాతే స్థానిక ఎన్నికలకు వెళ్తాం**

**బీఆర్ఎసది అసత్య ప్రచారం: టీపీసీసీ చీఫ్ మహేశ్**

**కొత్తగా చేరిన ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిల మధ్య విభేదాలు ఉన్న మాట వాస్తవమేనని వెల్లడి**

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 14 : త్వరలోనే మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ వెల్లడించారు. కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలన్న ఆలోచనలో తమ పార్టీ ఉందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను ఎక్కువ కాలం పొడగించడం



## దౌత్య యుద్ధం!

*కెనడాపై భారత్ తీవ్ర ఆగ్రహం..*
*అక్కడి దౌత్యవేత్తల ఉపసంహరణ*
*ఆరుగురు ఆ దేశ దౌత్యవేత్తల బహిష్కరణ.. 19లోగా వెళ్లిపొమ్మని ఆదేశం*
*ఖలిస్థానీ నిజ్జర్ హత్య కేసు ప్రకంపనలు*
*అనుమానితులుగా మన దౌత్యవేత్తలు*
*వారిని విచారించాల్సి ఉందన్న కెనడా*
*ఘాటుగా స్పందించిన భారత్*
*ట్రూడో వైఖరిపై మండిపాటు*

ఇస్రో చైర్మన్‌కు 'ఐఏఎఫ్ వరల్డ్

## స్పేస్ అవార్డు'



న్యూఢిల్లీ, అక్టోబరు 14: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) చైర్మన్ డాక్టర్ ఎస్.సోమనాథ్‌కు అరుదైన గౌరవం దక్కింది. ప్రతిష్ఠాత్మక 'ఐఏఎఫ్ వరల్డ్ స్పేస్


రాష్ట్రంలో ప్రభుత్వ పాలన

# అస్తవ్యస్తం

**హైదరాబాద్‌లో పేదల ఇళ్లను కూల్చివేస్తున్నారు**

**తిట్టుకోవడంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీ**

**వరంగల్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**



): పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో మాత్రం ఇళ్లను కూల్చివేస్తోందని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా ఆయన గీసుగొండ మండలం ధర్మారం వద్ద పార్టీ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల సభ్యత్వ సమీక్ష సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ తిట్టుకోవటంలో, దిగజారుడు రాజకీయాల్లో పోటీపడుతున్నాయన్నారు.

# మేడిగడ్డకు మళ్లీ పరీక్షలు!



**అన్నారం, సుందిళ్లకు కూడా..**

**వరద తగ్గిన తర్వాత పరీక్షలు చేసి, రిపోర్టులు ఇస్తేనే ఎన్‌డీఎస్ఏ నివేదిక**

**తేల్చిచెప్పిన నిపుణుల కమిటీ**

హైదరాబాద్, అక్టోబరు 14 : మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు వరద తగ్గుముఖం పట్టాక మళ్లీ పరీక్షలు చేయాలని 'జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ (ఎన్‌డీఎసఏ)' నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. ఆ పరీక్షల ఫలితాలు వస్తేనే బ్యారేజీల భవితవ్యంపై పూర్తి నివేదికను అందించగలమని తేల్చిచెప్పింది. ఇటీవలే తుది నివేదిక కోసం ఢిల్లీలో నిపుణుల కమిటీతో మంత్రి

ఖజానాకు

# దసరా కిక్కు!

**నాలుగు రోజుల్లోనే రూ.1000కోట్ల మద్యం అమ్మకాలు**

**ఈ నెలలో రూ.1900 కోట్ల విక్రయాలు**



## త్వరలోనే మంత్రివర్గ
# విస్తరణ

నిజామాబాద్ అర్బన్, అక్టోబరు 14 : త్వరలోనే మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ వెల్లడించారు. కులగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలన్న ఆలోచనలో తమ పార్టీ ఉందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను ఎక్కువ కాలం పొడగించడం కుదరదని, అందుకే కుల గణన కోసం నియమించిన కమిషన్‌కు రెండు నెలల సమయమే ఇచ్చామని గుర్తు చేశారు. నిజామాబాద్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రుణమాఫీ విషయంలో ప్రజలను బీఆర్ఎస్ తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. సాంకేతిక సమస్యల వల్ల కొన్ని చోట్ల ఇబ్బందులున్నాయని, వాటినీ త్వరలోనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు.పదేళ్లలో బీఆర్ఎస్ ఇచ్చిన రుణమాఫీ ఎంత? తొమ్మిది నెలల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రుణమాఫీ ఎంత? చర్చకు సిద్ధమేనా? అని హరీశ్‌రావును ప్రశ్నించారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసిన బీఆర్ఎస్... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను అయోమయానికి గురి చేస్తోందన్నారు. బీఆర్ఎస్ నేతలు సోషల్ మీడియాతె పచ్చి అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జిల మధ్య విభేదాలు ఉన్న మాట వాస్తవమేనని అంగీకరించారు. నిజామాబాద్ కాంగ్రెస్ నాయకులందరం సీఎంను కలిసి పారిశ్రామిక అభివృద్ధిపై చర్చిస్తామన్నారు.

## మేడిగడ్డకు మళ్లీ పరీక్షలు!

హైదరాబాద్, అక్టోబరు 14 : మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు వరద తగ్గుముఖం పట్టాక మళ్లీ పరీక్షలు చేయాలని 'జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ (ఎన్‌డీఎసఏ)' నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. ఆ పరీక్షల ఫలితాలు వస్తేనే బ్యారేజీల భవితవ్యంపై పూర్తి నివేదికను అందించగలమని తేల్చిచెప్పింది. ఇటీవలే తుది నివేదిక కోసం ఢిల్లీలో నిపుణుల కమిటీతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు అధికారుల బృందం సమావేశమైన విషయం తెలిసిందే. బ్యారేజీల పునరుద్ధరణపై తుది నివేదికను అందించాలని మంత్రితో పాటు అధికారులు పదేపదే విజ్ఞప్తి చేసినా ఫలితం లేకుండా పోయింది. పూర్తిస్థాయిలో పరీక్షలు చేసి, ఫలితాలు అందించకపోతే నివేదికలు ఇవ్వలేమని ఎన్‌డీఎసఏ పునరుద్ఘాటించింది. కాగా, అన్నారం, సుందిళ్లలో నీటి నిల్వకు ఎన్‌డీఎసఏ అనుమతి ఇస్తే కన్నెపల్లి పంప్ హౌస్‌కు కొద్దిదూరంలో మట్టికట్ట కట్టి, దానిపై జియోట్యూబ్‌లతో రక్షణ కల్పించి, నీటిని నిలిపివేయడం ద్వారా అన్నారంలోకి, ఆ తర్వాత సుందిళ్లలోకి పంపింగ్ చేసి, రబీతో పాటు తాగునీటి అవసరాలు తీర్చాలని ప్రభుత్వం యోచిస్తోంది. అయితే డిసెంబరు దాకా నివేదిక ఇచ్చేదే లేదని ఎన్‌డీఎసఏ తేల్చిచెప్పడం రాష్ట్రానికి ఇబ్బందికరంగా మారింది. ఇక ఇప్పటికిప్పుడు పరీక్షలు చేసే పరిస్థితులు కూడా లేవు. సుందిళ్లకు 9131 క్యూసెక్కులు, అన్నారం బ్యారేజీకి 5907 క్యూసెక్కులు, మేడిగడ్డకు 83,330 క్యూసెక్కుల వరద వస్తోంది. ఈ వరద ఇప్పట్లో తగ్గే అవకాశాల్లేవు. దీంతో వరద తగ్గితే అధికారులు నవంబరులో పరీక్షలకు ఉపక్రమించే అవకాశాలున్నాయి.మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల అధ్యయన బాధ్యతను ఎన్‌డీఎసఏకు అప్పగించి, ప్రభుత్వం ఇరకాటంలో పడిందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల ఎగువ, దిగువ భాగంలో 8 నుంచి 9 మీటర్ల లోతులో డయాఫ్రం వాల్ మాదిరిగా ఆర్‌సీసీ లేదా షీట్‌పైల్స్‌తో కటాఫ్ వేస్తే సీపేజీలు తగ్గుముఖం పడతాయని అధికారులు గుర్తు చేస్తున్నారు. ఆ తర్వాత బ్యారేజీల్లో పంప్‌హౌసల హెడ్‌లకు అందినంత మేర నీటి నిల్వలు చేసుకుంటే అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిక్షేపంగా ఉంటాయని పేర్కొంటున్నారు. షీట్‌పైల్స్‌తో యుద్ధప్రాతిపదికన కటాఫలు వేసుకోవడం మేలని సూచిస్తున్నారు. అయితే ఎన్‌డీఎసఏ నివేదికపై ఆధారపడితే రబీలో సమస్యలు తప్పవనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఎన్‌డీఎసఏ నిపుణుల కమిటీకి బాధ్యతలు అప్పగించడంతో ప్రభుత్వం బద్నాం అయ్యే పరిస్థితి ఏర్పడిందని పలువురు అధికారులు గుర్తుచేస్తున్నారు.

## రాష్ట్రంలో ప్రభుత్వ పాలన అస్తవ్యస్తం



గీసుగొండ, వరంగల్ కల్చరల్, మిల్స్‌కాలనీ, అక్టోబరు 14 ): పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో మాత్రం ఇళ్లను కూల్చివేస్తోందని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా ఆయన గీసుగొండ మండలం ధర్మారం వద్ద పార్టీ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల సభ్యత్వ సమీక్ష సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ తిట్టుకోవటంలో, దిగజారుడు రాజకీయాల్లో పోటీపడుతున్నాయన్నారు. రాష్ట్రంలో గత పదేళ్ల బీఆర్ఎస్ కుటుంబ, అహంకార పాలనను తిరస్కరించిన ప్రజలు కాంగ్రెసకు పట్టం కడితే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూడా అదే తరహా పాలనను కొనసాగిస్తోందని కిషన్‌రెడ్డి విమర్శించారు. ఎన్నికల వేళ ఇచ్చిన హామీల అమలుకు నిధులు ఎలా సమకూరుస్తారో స్పష్టత ఇవ్వడం లేదన్నారు. సింగరేణిని ప్రైవేటు పరం చేయాలనే ఆలోచన కేంద్రానికి లేదని స్పష్టం చేశారు. అన్‌పార్లమెంటరీ భాషను వాడే రాజకీయ నాయకులు ఏ స్థాయిలో ఉన్నా వారి వార్తలను మీడియా నిషేధించాలని ఆయన సూచించారు.

# కొడంగల్.. దశ తిరిగేలా

సొంత నియోజకవర్గంపై రేవంత్ దృష్టి.. రూ.4,358 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

కొడంగల్, అక్టోబరు 14: రాష్ట్రంలో వెనకబడిన ప్రాంతంగా ఉన్న కొడంగల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు. మాజీ సీఎంలు ప్రాతినిథ్యం వహించిన గజ్వేల్, కుప్పం, పులివెందులను తలదన్నేలా సొంత నియోజకవర్గాన్ని తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించారు. అందు కోసం కడా(కొడంగల్ అర్బన్ డెవల్‌పమెంట్ అథారిటీ) ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రగతికి శ్రీకారం చుట్టారు. కొడంగల్‌లో మెడికల్, ఇంజనీరింగ్, ఐటీఐ కళాశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, పరిశ్రమలు, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల ఏర్పాటుకు రూ.4,358.65 కోట్లు విడుదల చేశారు. వాటితో ఇప్పటికే పలు పనులు ప్రారంభం కాగా, కొన్ని టెండర్ దశలో ఉన్నాయి. నియోజకవర్గ పరిధిలోని రోడ్ల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారు. కొడంగల్, కోస్గి మునిసిపాలిటీల అభివృద్ధికి అదనంగా రూ.400 కోట్లు మంజూరయ్యేందుకు సిద్ధంగా ఉన్నాయి. పలు అభివృద్ధి పనులకు ఫిబ్రవరి 21, 2024న సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులతో కలిసి కోస్గిలో శంకుస్థాపన చేశారు. కృష్ణా-వికారాబాద్ రైల్వే లైన్ సర్వేతో ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక నెరవేరేందుకు అడుగు పడింది.

విద్యా కేంద్రంగా అభివృద్ధి..

విద్యలో వెనకబడిన కొడంగల్ ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. అందులో భాగంగా కొడంగల్ మండల పరిధిలోని అప్పాయిపల్లి శివారులో మెడికల్, పశు వైద్య కళాశాలలు, నైపుణ్య అభివృద్ధి కేంద్రం.. కోస్గిలో ఇంజనీరింగ్ కళాశాల, దుద్యాల మండల పరిధిలోని హకీంపేట్‌లో ఐటీఐ కాలేజీ, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం.. దౌల్తాబాద్, బొంరాసపేట్ మండల కేంద్రాల్లో జూనియర్ కళాశాలలు, పాత కొడంగల్ పరిధిలో మినీ స్టేడియం, సమీకృత గురుకులాలల ఏర్పాటుకు కసరత్తులు చేపట్టారు.

సాగుకు పెద్ద పీట..

వ్యవసాయంపై ఆధారపడే ఈ ప్రాంత వాసులకు కొడంగల్, నారాయణపేట ఎత్తిపోతల పథకంతో లక్షా 30 వేల ఎకరాలకు సాగునీటితో పాటు తాగు నీరందించడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందు కోసం రూ.2,945.5 కోట్లు మంజూరు కావడంతో ఆ పనులు కొనసాగుతున్నాయి. పది రిజర్వాయర్లను నిర్మించి ఫేజ్-1లో మూడు నియోజకవర్గాల పరిధిలోని చెరువులను నింపి, ఆయకట్టు పెంచేందుకు కృషి చేస్తున్నారు.

కడా ఏర్పాటుతో పనులు వేగవంతం..

కొడంగల్ అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తిరుపతిరెడ్డి పర్యవేక్షణలో పనులు వేగవంతం అవుతున్నాయి. సీఎస్ శాంతికుమారి, ఓఎస్డీ చంద్రశేఖర్‌రెడ్డి తదితర రాష్ట్ర స్థాయి అధికారులు, వికారాబాద్, నారాయణపేట కలెక్టర్లు పలు అభివృద్ధి పనులపై సమీక్షలు నిర్వహించారు. దీంతో పాటు ఇటీవల మెడికల్ కళాశాల భూ బాధితులకు పరిహారం అందించి, కాలేజీ పనులకు శ్రీకారం చుట్టారు.

రూ.4,358.65 కోట్లతో అభివృద్ధి షురూ..

కొడంగల్ అభివృద్ధి కోసం ఇప్పటి వరకు రూ.4,358.65 కోట్లు మంజూరయ్యాయి. ఇందులో నారాయణపేట, కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ కోసం రూ.2945.5 కోట్లు, పశువైద్య శాల ఏర్పాటుకు రూ.360 కోట్లు, ప్రధాన రోడ్లు, కల్వర్టుల ఏర్పాటుకు రూ.344.5 కోట్లు, ఆర్అండ్‌బీ అతిథి గృహాలకు రూ.6.8కోట్లు.. ప్రభుత్వాసుపత్రిని 50 పడకల నుంచి 220 పడకలుగా మార్చేందుకు, మెడికల్, నర్సింగ్, ఫిజియోథెరపీ కళాశాలలకు రూ.224.5కోట్లు, నియోజకవర్గంలో ఇతరత్రా 30 పనులకు రూ.213.2కోట్లు.. ఎస్సీ, బీసీ, మైనారిటీ గురుకుల పాఠశాలలకు రూ.90కోట్లు, గిరిజన గురుకుల పాఠశాలకు రూ.17.56కోట్లు, కోస్గిలో పాల్‌టెక్నిక్ కళాశాలను ఇంజనీరింగ్ కళాశాలగా ఉన్నతీకరించేందుకు రూ.30కోట్లు, కోస్గిలో మహిళా డిగ్రీ కళాశాలకు రూ.11కోట్లు.. బొంరాసపేట్, దౌల్తాబాద్‌లో జూనియర్ కళాశాలలకు రూ.7.13 కోట్లు, కొడంగల్ మునిసిపల్ అభివృద్ధికి రూ.45 కోట్లు, శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.18.50 కోట్లు, బురాన్‌పూర్‌లో పూలే బాలికల పాఠశాల, కొడంగల్‌లో అదనపు తరగతి గదుల కోసం రూ.48.45కోట్లు, కడా పరిధిలో ఇతరత్రా పనులకు రూ.16.25కోట్ల మంజూరుతో పనులు ప్రారంభమయ్యాయి.

# బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం

### తిరుమలలో ముందస్తు జాగ్రత్తలపై అధికారుల సమీక్ష
### విఐపి సిఫారసు లేఖలు ఆమోదించరాదని నిర్ణయం

బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో రానున్న మూడు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. స్వామి దర్శనానికి చేరుకున్న భక్తులకు త్వరగా దర్శనం కల్పించేందుకు నిర్ణయించింది. ఈ క్రమంలో విఐపి సిఫార్సు లేఖలను ఆమోదించరాదని ఉన్నతస్థాయి సమావేశంలో నిర్ణయించారు. అలాగే విపత్తు నిర్వహణ ప్రణాళికపై తితిదే అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి ఈవో శ్యామలరావు వర్చువల్ విధానంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. రాగల 36 గంటల్లో భారీ వర్ష సూచనపై సమావేశంలో చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో తితిదే జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సీవీఎస్వో శ్రీధర్, సీఈ సత్యనారాయణ, ఇతర విభాగాధిపతులు, జిల్లా పోలీసు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా శ్రీవారి ఆలయంలో 16న వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. 15న సిఫార్సు లేఖలు అనుమతించకూడదని, అలాగే భక్తుల భద్రత దృష్ట్యా బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తున్నట్లు ఈవో ప్రకటించారు. అధికారులందరూ విపత్తును ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని ఈవో సూచించారు. 2021లో భారీ కొండ చరియలు విరిగి పడిన ఘటనతో తితిదే 700 పేజీల విపత్తు నిర్వహణ ప్రణాళిక రూపొందించిం దన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఈ ప్రణాళిక మరింత మెరుగు పరచాల్సిన అవసరం ఉందని అధికారులకు చెప్పారు. ఈవో స్థాయిలో విపత్తుల నివారణ ఎగ్జిక్యూటివ్ కమిటీ, అడిషనల్ ఈవో ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణ సమన్వయ కమిటీ ఉందన్నారు. అగ్నిమాపక శాఖ, ఆరోగ్య శాఖ, విజిలెన్స్ విభాగం, ఇతర కీలకమైన శాఖల విభాగాధిపతులు తమ సిబ్బందితో డిజాస్టర్ మేనేజ్‌మెంట్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఘాట్ రోడ్లపై ట్రాఫిక్ జామ్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి. విద్యుత్ అంతరాయం ఏర్పడితే జనరేటర్లు నడపడానికి ముందస్తు జాగ్రత్తగా తగినంత డీజిల్ అందుబాటులో ఉంచుకోవాలి. ఐటీ విభాగం వారు భక్తులకు వసతి, దర్శనం, ప్రసాదాల తయారీ కార్యాకలాపాలకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. విపత్కర పరిస్థితులను ఎదుర్కొనే చర్యల్లో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ అంబులెన్సులను అందుబాటులో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలి. ఇంజనీరింగ్ విభాగం వారు డ్యామ్ గేట్లను పర్యవేక్షించాలి. ట్రాఫిక్ పోలీసులు ఇంజినీరింగ్ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలి. ఏదైనా విపత్కర పరిస్థితి ఎదురైతే వేగంగా స్పందించేందుకు అగ్ని మాపక సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి. ప్రజా సంబంధాల విభాగం వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఎస్వీబీసీ, మీడియా, తితిదే సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేస్తూ భక్తులను అప్రమత్తం చేయాలని అధికారులను ఈవో ఆదేశించారు.

# కెనడాతో దైత్య సంబంధాలకు విఘాతం

### నిజ్జర్ హత్యకేసులో సంజయ్ కుమార్ వర్మ పేరు
### తీవ్రంగా స్పందించిన భారత ప్రభుత్వం
### కెనడా డిప్యూటీ హై కమిషనర్ స్టెవార్ట్ వీలర్‌కు సమన్లు



న్యూఢిల్లీ,అక్టోబర్14: ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలకు విఘాతం కలిగించేలా కెనడా అనుసరిస్తున్న ఘర్షణాత్మక వైఖరిపై భారత్ మరోసారి తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఖలిస్థాన్ ఉగ్రవాది నిజ్జర్ హత్య కేసులో భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మతో సహా పలువురు దౌత్యవేత్తలను అనుమానితుల జాబితాలో చేర్చడం తాజాగా న్యూఢిల్లీ ఆగ్రహానికి కారణమైంది. ఆమేరకు కెనడా ప్రభుత్వం నుంచి తమకు దౌత్యపరమైన సమాచారం అందిందని, ట్రూడో ప్రభుత్వ అభియోగం పూర్తిగా అసంబద్ధమని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. తమ నిరసనను తెలిపేందుకు కెనడా డిప్యూటీ హై కమిషనర్ స్టెవార్ట్ వీలర్‌కు సమన్లు పంపింది. కెనడా పౌరుడు హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత ఏజెంట్ల ప్రమేయం ఉందంటూ గత ఏడాది సెప్టెంబర్‌లో కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్ర ఆరోపణలు చేసినప్పటి నుంచి భారత్-కెనడా మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ట్రూడో ఆరోపణలను భారత్ నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. రాజకీయ దురుద్దేశాలతోనే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నట్టు ఆక్షేపణ తెలిపింది. కెనడా గడ్డపై ఖలిస్థాన్ అనుకూలవాదులకు చోటు ఇవ్వడాన్ని తప్పుపట్టింది. ఇరుదేశాల మధ్య ప్రధాన అంశం ఏదైనా ఉండే ఇదేనని చెప్పింది. భారత్‌లో వేర్పాటువాదాన్ని ఎగదోసే వారిని మంత్రివర్గంలో చేర్చుకోవడాన్ని గుర్తు చేసింది. కెనడా నుంచి ఆదివారంనాడు దౌత్యపరమైన సందేశం రావడంపై భారత విదేశాంగ శాఖ తక్షణం స్పందించింది. ట్రూడో ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే భారత హైకమిషనర్ వర్మపై ఉద్దేశపూర్వకమైన ఆరోపణలు చేస్తోందని, ట్రూడో 2023లో ఆరోపణలు చేసినప్పటి నుంచి తమ ఆరోపణలకు సంబంధించిన ఎలాంటి సమాచారాన్ని భారత్‌తో పంచుకోలేదని విదేశాంగ శాఖ వెల్లడించింది. తాము పలుమార్లు అభ్యర్థనలు చేసినప్పటికీ పట్టించుకోలేదని పేర్కొంది. తాజా పరిణామాలను బట్టి చూస్తే ట్రూడో సర్కార్ విచారణ పేరుతో కేవలం రాజకీయ లబ్ధి కోసమే భారత్‌పై విమర్శలు చేస్తున్నట్టుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. భారత రాజకీయాల్లో ట్రూడో నేరుగా జోక్యం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ తప్పుపట్టింది. భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మకు 36 ఏళ్ల దౌత్య అనుభవం ఉందని గుర్తు చేసింది. భారత దౌత్యవేత్తలపై కల్పిత ఆరోపణలతో కెనడా ప్రభుత్వం చేస్తున్న తాజా ప్రయత్నాలపై తదుపరి చర్యలకు తీసుకునేందుకు భారత్‌కు సర్వ హక్కులు ఉన్నాయని ఎంఈఏ నిష్కర్షగా తేల్చిచెప్పింది. 2018 నుంచే భారత్‌తో ప్రధాని ట్రూడో ఘర్షణాత్మక వైఖరిని అవలంభిస్తున్నట్లు ఆధారాలున్నాయ విదేశాంగ శాఖ ప్రకటనలో పేర్కొంది. ఇదిలా ఉంటే ఇటీవల ఆసియాన్ సమావేశాల సందర్భంగా లావోస్‌లో భారత ప్రధాని మోడీ, కెనడా ప్రధాని ట్రూడో భేటీ అయినట్టు సమాచారం. అయితే ఇరువురి మధ్య ఎటువంటి చర్చలు జరగలేదని భారత్ స్పష్టంచేసింది. కేవలం వారిద్దరూ ఎదురుపడ్డారని భారత్ అధికారులు తెలిపారు.

## రాగల ఐదురోజులు వర్షాలు

హైదరాబాద్,అక్టోబర్14

తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు అవకాశం ఉందని పేర్కొంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని.. వాయువ్య దిశగా కదులుతూ మరింత బలంగా మారుతుందని పేర్కొంది. మంగళవారం ఉదయం వరకు మధ్యబంగాళాఖాతం వరకు చేరుతుందని చెప్పింది. ఆ తర్వాత రెండురోజుల్లో మరింత ముందుకు కదులుతూ పశ్చిమ వాయువ దశగా కదులుతూ తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఏపీ తీరాలకు చేరే అవకాశం ఉందని వెల్లడించింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలుపడుతాయని చెప్పింది. మంగళవారం నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, జనగాం, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వానలు కురుస్తాయని అంచనా వేసింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది.

# దౌత్య యుద్ధం!

న్యూఢిల్లీ, అక్టోబరు 14: భారత వేర్పాటువాద శక్తులకు ఊతమిస్తూ, ఖలిస్థానీలకు అండగా నిలుస్తున్న కెనడా సర్కారు మరోసారి కయ్యానికి కాలు దువ్వింది. 2023లో జరిగిన ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీపసింగ్ నిజ్జర్ హత్య కేసులో భారత హైకమిషనర్ సహా పలువురు దౌత్యవేత్తలను అనుమానితులుగా (పర్సన్స్ ఆఫ్ ఇంట్రస్ట్) పేర్కొంది. వీరిని విచారించాల్సి ఉందంటూ భారత విదేశాంగ శాఖకు సమాచారం పంపింది. దీనిపై భారత్ తీవ్ర స్థాయిలో స్పందించింది. భారత దౌత్యవేత్తలపై చేసిన కల్పిత ఆరోపణలకు తగిన విధంగా జవాబు చెప్పే హక్కు తమకు ఉందని స్పష్టం చేసింది. సోమవారం కెనడా నుంచి భారత హైకమిషనర్‌తో సహా ఆరుగురు దౌత్య సిబ్బందిని ఉపసంహరించుకుంది.

భారత్‌లో ఉన్న ఆరుగురు కెనడా దౌత్య సిబ్బందిని భారత్ నుంచి 'బహిష్కరించింది'. "కెనడా ప్రభుత్వంపై మాకు విశ్వాసం లేదు. మా హైకమిషనర్, దౌత్య, ఉన్నతాధికారుల భద్రత విషయంలో భరోసా లేకుండా పోయింది. తీవ్రవాదం, హింసాత్మక వాతావరణంలో ట్రూడో ప్రభుత్వ చర్యలు వారి భద్రతను ప్రమాదంలోకి నెట్టాయి. అందుకే భారత హైకమిషనర్, దౌత్య, ఉన్నతాధికారులను ఉపసంహరించుకోవాలని నిర్ణయించాం" అని భారత్‌లో కెనడా హైకమిషనర్ (ఇన్‌చార్జి) స్టీవార్ట్ వీలర్‌కు విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.

## వీ ఆర్ ఫర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అలైబలై కార్యక్రమం




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 14/ అక్షరం న్యూస్ : రాష్ట్రంలో దసరా బతుకమ్మ ఉత్సవాలు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్న పండుగ అని విఆర్ ఫర్ చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ అందే లక్ష్మణరావు అన్నారు. దసరా ఉత్సవాలను పురస్కరించుకొని విఆర్ ఫర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మణికొండ సెక్రటేరియట్ కాలనీలోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో ఆలింగన అలై బలై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆటపాటలతో దాండియా నృత్యాలు చేసి సందడి చేశారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులు తరలివచ్చి పాల్గొన్నారు. అలైబలై ఇచ్చుకుంటూ దసరా ఉత్సవాల శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యక్రమానికి తరలివచ్చిన అందరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాల, మహిళా విభాగం అధ్యక్షురాలు రూపా రెడ్డి, రాష్ట్రర నాయకురాలు కీర్తన గౌడ్, ఉపేంద్రనాథ్ రెడ్డి, రేఖ, సురేఖ, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టి.బి.ఎస్.మండల కమిటీ ఎన్నిక.



**ములుగు/నూగురు వెంకటాపురం/అక్టోబర్ 14/అక్షరం న్యూస్:-**

మండల కేంద్రంలోని ర.భ.అతిథి గృహం నందు సోమవారం జరిగిన తెలంగాణ భూమిపుత్ర ఆది వాసి సంఘం సమావేశంలో సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక జరిగింది.సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్రరావు సమక్షంలో నూతన వెంకటాపురం మండల కమిటీని సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షు లుగా తాటి లక్ష్మణరావు,ఉపాధ్యక్షులు కుదు ముల నిరంజన్,ప్రధాన కార్యదర్శి కోరం ప్రసాద్, కార్యదర్శి పూనెం నాగరాజ్, సహాయ కార్యదర్శి బుగ్గం క్రాంతి కుమార్,కోశాధికారి పూనెం పవన్ కుమార్,కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు.అనంతరం ఆయన నూతన మండల కమిటీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఆదివాసి హక్కులు చట్టాల పరిరక్షణకై రాజీలేని పోరాటం చేయాలని యువతకు పిలుపుని చ్చారు.ఆదివాసి ఉద్యమాల్లో యువత భాగ స్వాములు కావాలన్నారు.భారత రాజ్యాంగంలో ఆదివాసులకు పొందుపరిచిన చట్టాలు హక్కు లను పాలక ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆయన ఆరోపించారు.ఆదివాసి ప్రజలంతా ఏకమై జాతిమనుగడకై ఉద్యమించాలన్నారు. నూతన మండల కమిటీ సభ్యులకు శుభాకాం క్షలు తెలియజేశారు.ఈ సమావేశంలో వాసం నవీన్ కుమార్,తెల్లం చందు,మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా నాయక పోడు కులస్తుల జాతర.



**ములుగు/నూగూరు వెంకటాపురం/అక్టోబర్ 14/ అక్షరం న్యూస్:-**

మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో ఆది వారం నాయకపోడు కులస్తులు వారి కుల దైవాలు,ఇలవేల్పులు,లక్ష్మీదేవర,కొర్రాజుల పాండవుల జాతర వడ్డే బానారి నరసయ్య ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపు కున్నారు.పురాతన కాలం నుండి కొండాపురం గ్రామంలో వెలసియున్న లక్ష్మి దేవర,కోర్రాజుల పాండవులను నాయకపోడు కులస్తులు తమ పూర్వీకుల నుండి పూజిస్తూవస్తున్నారు.ప్రతి సంవత్సరం విజయదశమి రోజు మొదలుకొని రెండు రోజులు కుల పెద్దల సమక్షంలో కుల సాంప్రదాయ ప్రకారం పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి నాయకపోడు కులస్తులు జాతరకు తరలివచ్చి తమ కుల దైవాలకు మొక్కులు చెల్లించుకు న్నారు.అనంతరం అన్నదాన కార్య క్రమంలో పాల్గొని తమ కుల దైవాల అన్న,ప్రసాదాలను స్వీకరించారు.అనంతరం కుల వడ్డే నరసయ్య మాట్లాడుతూ.. మా పూర్వీకుల కాలం నుండి మా కుల దైవాలు లక్ష్మీ దేవర,పంచ పాండవుల జాతరను ప్రతి సంవత్సరం జరుపు కుంటూ కులదైవాలను కొలుస్తూ వస్తున్నామని అన్నారు. నేటి ఆధునిక యుగంలో నాయకపోడు కులదై వాలు,ఆచార సాంప్ర దాయాలు,కనుమరుగై పోకుండా..భవిష్యత్ తరాలకు అందించాలని మా కులదైవాలను నేటికీ కొలుస్తూ మా బిడ్డలకు వారసత్వ ఆస్తిగా పంచుతున్నామని అన్నారు. ఆదివాసీ నాయకపోడు దెబ్బ భద్రాచలం నియో జకవర్గ ఇంచార్జి పూజారి లక్ష్మీనారా యణ, ములుగు జిల్లా నాయ కపోడు దెబ్బ ఇంచార్జి గుర్రం రామారావు,వెంకటాపురం మండల నాయకులు పొలం శ్రీను,బానారి శ్రీను,బానారి సమ్మయ్య,బానారి అరుణ పాల్గొన్నారు.

## ఒ.అండ్.ఎం క్యాడర్ పోస్టులన్నిటికీ డిపిసి లు కండక్ట్ చేసి ప్రమోషన్స్ ఇవ్వాలి



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ అక్టోబర్.14 / అక్షరం న్యూస్ పాల్వంచ కెటిపియస్ నందు ఖాళీగా ఉన్న ఒ.అండ్.ఎం క్యాడర్ పోస్టులన్నిటికీ డిపిసి లు కండక్ట్ చేసి ప్రమోషన్స్ ఇవ్వవలసిందిగా తెలంగాణ విద్యుత్ కార్మిక సంఘం నేతలు కెటిపియస్-5, 6 దశల చీఫ్ ఇంజనీర్ ఎం. ప్రభాకర్ రావు కలిసి వినతిపత్రం అందజేశారు. దీనికి స్పందించిన చీఫ్ ఇంజనీర్ అతి త్వరలో ఒ.అండ్.ఎం ఎంప్లాయిస్ కి డిపిసి లు కండక్ట్ చేసి ప్రమోషన్స్ ఇస్తామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో కెటిపియస్ 5,6 దశల రీజనల్ అధ్యక్ష, కార్యదర్శులు కురిమళ్ల రవికుమార్, ఎం.డి.మహబూబ్ సుభాని, రీజనల్ కోశాధికారి పప్పు విజయ్ శంకర్ , సి.హెచ్.పి బ్రాంచ్ అధ్యక్షులు మహేందర్, రీజనల్ నాయకులు రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రైలు నుంచి పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) అక్టోబర్ 14 : మండలంలోని రఘునాథపల్లి-ఇప్పగూడెం రైల్వే స్టేషన్ మధ్యలోని ట్రాక్ పై గుర్తు తెలియని రైలు నుంచి పడి దాదాపు నలబైఐ దు సంవత్సరాల వయస్సున్న గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. జనగామ జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..రైలు నుంచి ప్రమాదవశాత్తు ట్రాక్ పై వ్యక్తి పడి ఉంటాడని., కుడి చేతిపై నాన్న అనే పచ్చబొట్టు.. గడ్డం పెరిగి ఉందని తెలిపారు. సంఘటనా స్థలాన్ని సందర్శించి మృతదేహాన్ని జనగామ ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురికి తరలించినట్లు తెలిపారు. మృతుడి వివరాల కోసం 9440027342, 9010100958 నెంబర్లలోని జనగామ జీఆర్పీ పోలీసులకు సమాచారం అందించాలని ఆయన సూచించారు.

# ఘనంగా రాంలీల ఉత్సవము-ఘనంగా రావణ దహనం

### -ముఖ్య వక్తగా హాజరు అయిన రామ్ మనోహర్ దాస్



చొప్పదండి/ కరీంనగర్,అక్టోబర్ 13 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణ కేంద్రంలోని రాంలీల మైదానంలో హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరిగిన రాంలీల ఉత్స వంలో కరీంనగర్ స్వప్న, ప్రశాంత్, సందీప్ నృత్య బృందాలచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. రామబాణాన్ని సంధించడానికై విచ్చేసిన అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాముడు సర్వ మానవాళికి ఆదర్శ ప్రాయుడని కొడుకుగా, సోదరుడిగా, భర్తగా, మంచి పాలకుడుగా అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన మాట్లాడుతూ స్వామి రాధా మనోహర్ దాస్ మాట్లాడుతూ మతం మారిన వ్యక్తులు కన్నతల్లి ని మోసం చేసినట్లే అని హిందూ ధర్మాన్ని కాపాడుకోనట్లయితే భవిష్యత్తులో ఈ దేశం పరాయి పాలనలోకి వెళుతుందని అన్నారు. చత్రపతి శివాజీని నేతాజీని, అల్లూరి సీతారామరాజుని, రాణి రుద్రమను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.



మహిళలు కేవలం ఇంటి పనులకే పరిమితం కాకుండా ఆదిపరాశక్తి రూపం దాల్చి హిందూ ధర్మ పరిరక్షణలో భాగస్వాములు కావాలని అన్నారు. రాంలీల లాంటి కార్యక్రమాలు హిందూ సంస్కృతి, ధర్మాన్ని కాపాడుతూ హిందువుల్లో చైతన్యాన్ని పెంపొందించడా నికి తోడ్పడతాయని అన్నారు. అనంతరం రాంలీల మైదానం అంతా మీరు మిట్లు గొలిపే బాణసంచ పేలుళ్ల మధ్య రావణ దహన కార్యక్రమం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ లు చేపూరి హేమ, కొత్తూరి స్వతంత్ర భారతి,మాడూరి శ్రీనివాస్, ఎస్సారార్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కల్వకుంట రామకృష్ణ,

విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి

కృష్ణ, వి.హి.ప వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, రాంలీల ఉత్సవ సమితి కన్వీనర్ కటుకం మహేష్, రాంలీల ఉత్సవ సమితి కోకన్వీనర్ మోలుమూరి రమేష్, హిందూ ఉత్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునిందర్ నాయకులు బత్తిని ప్రశాంత్, దండే లింగన్న, దండే మహేష్, దూస రాము, సిరిపురం శ్రీనివాస్, చీకట్ల లచ్చయ్య, ఇప్పనపెల్లి రాజేశం, గుండేటి శివశంకర్, గుండేటి వెంకటరమణ, జిట్టా కుమార్, పుదరి మధు, సంగ నరేష్, రొడ్డవేని రాజు, అనుకారి సాయికృష్ణ, చల్ల అనుష్, గుర్రం సమర్ రెడ్డి, ఎం.డి ఆసీఫ్, దండె సత్యానందం, మోలుమురి రాజేశం, బిమానాతిని వరుణ్ , జాగిరి రాజేందర్, పాల్గొన్నారు.

## ఘనంగా సంతోష్ నగర్ దుర్గా మాత నవరాత్రులు



**చొప్పదండి/ కరీంనగర్, అక్టోబర్ 13 (అక్షరం న్యూస్ )**

చొప్పదండి పట్టణం లోని సంతోష్ నగర్ దుర్గా మాత ద్వితీయ నవరాత్రోశ్చవములు ఘనంగా నిర్వహిస్తున్నారు.పట్టణం లోని వివేకానంద విగ్రహం సమీపంలోని దుర్గా మాత నవరాత్రి ఉత్సవములు రెండవ సంవత్సరము జరుపుతున్నారు. ఈయొక్క ఉత్సవములను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుతున్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం దుర్గా మాతకి పూజలు నిర్వహిస్తున్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు








భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / కొత్తగూడెం / అక్టోబర్ 14 / అక్షరం న్యూస్ - కొత్తగూడెం పట్టణంలోని రైటర్ బస్తీ త్రిమాతా దేవాలయం, పాత కొత్తగూడెం అమ్మవారి దేవాలయంలో దసరా ఉత్సవాల సందర్భంగా ఆలయకమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అమ్మ వారిని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అమ్మ దయతో అందరు బాగుండాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు కరీం పాషా, బొబ్బల వెంకట్ యాదవ్, మరియు ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## టీ యు ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ గా మోతే ఎల్లారెడ్డి.!

శంకరపట్నం/కరీంనగర్/అక్టోబర్ 14(అక్షరం న్యూస్)



శంకరపట్నం మండలంలోని కన్నాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు,తెలంగాణ ఉద్యమకరుడు ,మాజీ వైస్ ఎంపీపీ మోతే ఎల్లారెడ్డిని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ గా, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదివారం రోజున నియమించడం జరిగినది.ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో చేసిన సేవలను గుర్తించి, నా పై నమ్మకంతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ గా నియమించిన ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ కి తమ నియామకానికి సహకరించిన ఫోరం రాష్ట్ర ముఖ్య సలహాదారుడు ఓరుగంటి ఆనంద్ కి, రాష్ట్ర నాయకులకు, కరీంనగర్ జిల్లా చైర్మన్ కనకం కుమారస్వామి తో పాటు జిల్లా బాధ్యులకు,వివిధ మండలాల అధ్యక్షులకు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులకు, నాతోటి ఉద్యమకారులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, ఉద్యమకారుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతూ, ఫోరం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపినారు.

## రిపోర్టర్ అఫ్జల్ పఠాన్ గృహప్రవేశం వేడుకల్లో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / కొత్తగూడెం / అక్టోబర్ 14 / అక్షరం న్యూస్ - లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండ పంచాయతీ డ్రైవర్స్ కాలనీలోని రిపోర్టర్ అఫ్జల్ పఠాన్ నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పఠాన్ కుటుంబ సభ్యులను ఆత్మీయయంగా పలకరిస్తూ వారికి అల్లాహ్ కృపతో పాటుగా జగన్మాత ఆశీస్సులు కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కరీం పాషా, బొబ్బల వెంకట్ యాదవ్, ఆనంద్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు

## డీఎస్సీలో మెరిసిన మండల యువకులు.



**శంకరపట్నం/కరీంనగర్/అక్టోబర్ 14(అక్షరం న్యూస్)**

శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన జూల వేణు,గోడిశాల ప్రశాంత్, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ఉద్యోగాలు సాధించారు.వారు మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ప్రభుత్వ ఉద్యోగం సాధించామని ఆనందం వ్యక్తం చేసినారు. ప్రభుత్వ కొలువు రావడంతో మండల పరిధిలోని తణుకు బ్రదర్స్, ప్రజాప్రతినిధులు,మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## జానీ మాస్టర్‌కు చుక్కెదురు

హైదరాబాద్,అక్టోబర్14: ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు రంగారెడ్డి జిల్లా కోర్టులో చుక్కెదురు అయ్యింది. బెయిల్‌పై తనను విడుదల చేయాలంటూ జానీ వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. బాధితురాలిని, సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని అభిప్రాయపడిన కోర్టు ఆయనకు రెగ్యులర్ బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. మహిళా కొరియోగ్రాఫర్‌పై అత్యాచారం, బెదిరింపుల కేసులో జానీ మాస్టర్‌ను నార్సింగి పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే తనకు నేషనల్ అవార్డు వచ్చిందని, అక్టోబర్ 8న అవార్డు తీసుకునేందుకు బెయిల్ ఇవ్వాలని ఆయన ఇటీవల రంగారెడ్డి జిల్లా కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు అక్టోబర్ 6నుంచి 10వరకూ జానీ మాస్టర్‌కు మధ్యంతర బెయిల్ ఇచ్చింది. అయితే లైంగిక ఆరోపణల నేపథ్యంలో జానీకి అవార్డును కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. తాజాగా ఆయన మళ్లీ తనకు బెయిల్ ఇవ్వాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సోమవారం విచారణ చేపట్టిన రంగారెడ్డి కోర్టు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది. సాక్ష్యులను ప్రభావితం చేస్తారనే నార్సింగి పోలీసుల వాదనతో ఏకీభవించింది. అలాగే ఆయనకు ఇచ్చిన మధ్యంతర బెయిల్ రద్దు చేయాలని ప్రతివాదుల వాదన మేరకు దాన్నీ రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం చంచల్ గూడ జైలులో జానీ మాస్టర్ ఉన్నారు.

## సమాజ శ్రేయస్సులో సంస్థల పాత్ర

### ఆర్థికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

స్టాక్‌మోమ్,అక్టోబర్14: ఆర్థికశాస్త్రంలో ముగ్గురు శాస్త్రవేత్తలకు నోబెల్ బహుమతి వరించింది. రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఈ అవార్డును ప్రకటించింది. మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన డారన్ ఏస్‌మోగ్లు, సిమన్ జాన్సన్, యూనివర్సిటీ ఆఫ్ చికాగోకు చెందిన జేమ్స్.ఎ.రోబిన్‌సన్‌లకు ఈ యేటి ఎకనామిక్స్ నోబెల్ దక్కింది. సమాజ శ్రేయస్సును నిర్ణయించడంలో సంస్థల పాత్రపై వీరు చేసిన అధ్యయనానికి గానూ నోబెల్ బహుమతి దక్కింది. గతేడాది కూడా ఆర్థికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్ పురస్కారం దక్కింది. బెన్ ఎస్ బెర్నాంకి, డగ్లస్ డబ్ల్యూ. డైమండ్, ఫిలిప్ హెచ్.దిబ్విగ్‌లు నోబెల్‌ను అందుకున్నారు. బ్యాంకులు, ఆర్థిక సంక్షోభాలపై ఈ ముగ్గురు పరిశోధనలు చేశారు. ఆర్థిక సంక్షోభాల వేళ బ్యాంకుల పాత్ర ఎంత ముఖ్యమైందన్న విషయాన్ని ఈ ముగ్గురూ తమ

పరిశోధనల్లో వెల్లడించారు. బ్యాంకులు దివాళా తీయకుండా ఉండేందుకు ఈ స్టడీ చాలా కీలకమైందని నోబెల్ కమిటీ అభిప్రాయపడింది. కాగా, స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరు మీదుగా ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఏటా ఈ అవార్డును ప్రదానం చేస్తోన్న విషయం తెలిసిందే. 1896లో ఆల్‌ఫ్రెడ్ నెబెల్ మరణించగా.. 1901 నుంచి ఆయన జ్ఞపకార్థం ఆయన ట్రస్ట్ ద్వారా ఈ అవార్డులను ప్రదానం చేస్తున్నారు. ఈ ఏడాది ఇప్పటికే వైద్య, భౌతిక, రసాయన శాస్త్రాల్లో, సాహిత్యంలో నోబెల్ గ్రహీతల పేర్లను ప్రకటించిన విషయం తెలిసిందే. ఇవాళ అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతిని ప్రకటించారు. ఈ అవార్డు గ్రహీతలకు 11 లక్షల స్వీడిష్ క్రోనర్ (10 లక్షల డాలర్లు) నగదు అందుతుంది.

## మంత్రాల నెపంతో వ్యక్తిపై దాడి

### పోలీసులకు ఫిర్యాదు చేసిన కుటుంబీకులు

కామారెడ్డి,అక్టోబర్14: కామారెడ్డి జిల్లాలో అనాగరిక చర్య చోటు చేసుకుంది. మూఢ నమ్మకాలు పెరిగిపోతున్నాయి. సభ్య సమాజం తలదించుకునేలా ఓ వ్యక్తి మంత్రాలు చేస్తున్నాడని ఆరోపిస్తూ దాడికి పాల్పడ్డారు. విషాదకర సంఘటన సంగారెడ్డి జిల్లా అడ్లూరులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సాయిలు అనే వ్యక్తిపై గ్రామస్తులు మంత్రాలు చేస్తున్నాడనే ఆరోపణలతో చెట్టుకు కట్టేసి కర్రలతో విచక్షణారహితంగా కొట్టారు. నెల రోజుల క్రితమే సాయిలును ఊరి నుంచి వెలివేశారు. అప్పటి నుంచి అతడు కామారెడ్డి పాతబస్టాండ్ వద్ద అద్దెకు ఉంటున్నాడు. మళ్లీ సాయిలుపై గ్రామస్తులు దాడికి పాల్పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడి కుటుంబ సభ్యులు దాడి చేసిన వారిపై దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## అక్టోబర్ 15 న 5 వేల బోనస్ రాని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు జమ.

**జ్యోతి నగర్ అక్టోబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**




సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులు ఏర్పాటు చేస్తున్న వారికి 5000 రూపాయల బోనస్ కొన్ని విభాగాలలో ఇవ్వలేదని ఆ డబ్బు ఈనెల 15న జమ చేస్తారని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గౌస్ తెలిపారు.సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని పార్క్, నర్సరీ లలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు ఐదు వేల రూపాయలు లాభాల్లో వాటా యాజమాన్యం చెల్లించలేదని కార్మికులు ఏఐటియుసి దృష్టికి తీసుకరాగ, వెంటనే సోమవారం రోజున ఈ విషయమై సంబంధిత ఆర్జీ వన్ అధికారుల తో మాట్లాడడంతో అధికారులు వారికి సంబంధించిన ఐదు వేల బోనస్ ను కాంట్రాక్టర్ ల ఖాతాలో జమ చేయడం జరిగిందని, కాంట్రాక్టు కార్మికులకు మంగళ వారం రోజున బ్యాంకు లలో ఇట్టి బోనస్ డబ్బులు జమ చేయడం జరుగుతుందని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, అర్జీ వన్ అద్యక్షులు ఎం.ఎ.గౌస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు . అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు ఆబ్సెంట్ అయితే ఫైన్ వేయడం జరుగుతుందని. దానిని రద్దు చేయాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కనుక కాంట్రాక్టు కార్మికులు ఏఐటియుసి కృషిని గమనించాలని ఆయన కోరారు.

## పెచ్చులూడుతున్న వాటర్ ట్యాంకు పరిశీలన



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్),అక్టోబరు 14: .**

మండలంలోని మాదారం గ్రామంలో పెచ్చులూడుతూ ప్రమాదకరంగా ఉన్న ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంకును ఆర్ డబ్ల్యు ఎస్ ఎఇ అబ్దుల్ హసన్ సోమవారం పరిశీలించారు. పెచ్చులూడుతున్న వాటర్ ట్యాంకుకు వెంటనే శాశ్వత మరమ్మతు పనులు చేపట్టి ప్రజలు ప్రమాదానికి గురికాకుండా చూడాలని గ్రామస్థులు ఎఇని కోరారు. అలాగే దాసన్నగూడెం వాటర్ ట్యాంకును కూడా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఇ మాట్లాడుతూ పెచ్చులూడకుండా వెంటనే మరమ్మతు పనులు చేపడతామని. శాశ్వత మరమ్మతు పనుల కోసం నిధుల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అంతగల్ల కుమార్, పుల్లూరి సంతోష్, కారోబార్ ఉమ్మగొని రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి యువకుడు మృతి



**కరీంనగర్, తిమ్మాపూర్ అక్టోబర్ 14 (అక్షరం న్యూస్)**

ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ లో గల శివారులో చోటుచేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం%ౌ% మల్లాపూర్ గ్రామానికి బత్తిని సాయి (24) తండ్రి వెంకటయ్య 13 తేదీ సాయంత్రం 3:30 గంటలకు ఇంటి నుండి వరి పొలానికి వెళ్లి పశు వులకు నీళ్లు పెడుతున్న క్రమంలో ప్రమాదవశాత్తూ కాలు జారీ బావిలో పడిపోయి మృతి చెందాడు.మృతుని తండ్రి బత్తిని వెంకటయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్ఎండి ఎస్సై వివేక్ తెలిపారు.

## పత్రికా విలేకరులకు ఉచితంగా ఎర్రచందనం మొక్కల పంపిణీ.



**జ్యోతి నగర్ అక్టోబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో సోమవారం కేపీఎన్ ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో పత్రికా విలేకరులకు ఉచితంగా ఒక్కొక్కరికి రెండు ఎర్రచందనం మొక్కలను ఉచితంగా పంపిణీ చేసి, ఒక్కో మెక్కకు రూపాయలు ?.4,50,000/- బయ్ బ్యాక్ అగ్రిమెంట్ సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా కేపీఎన్ ఎంటర్ప్రైజెస్ ప్రతినిధి గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ " కేపీఎన్ ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గంలో పత్రికా విలేకరులకు (ప్రెస్ %ఐ% ఎలక్ట్రానిక్ మీడియా) వారికి ఉచితంగా ఎర్రచందనం చెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, నిస్వార్థ సేవ చేస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ నిజాలను నిర్భయంగా, నిజాయితీగా తెలియజేసే గొప్ప పని చేస్తున్న పత్రికా విలేకరులలో అనేక మంది ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, భవిష్యత్తులో వారి కుటుంబ సభ్యుల ఆర్థిక స్థిరత్వం కోసం ఎర్రచందనం మొక్కలు, బయ్ బ్యాక్ అగ్రిమెంట్ తో ఉచితంగా ఇస్తున్నామని, ఈ సందర్భంగా వారికి రూ.4,50,000/-ఒక్క మొక్కకు అగ్రిమెంట్ కూడా కేపీఎన్ ఎంటర్ప్రైజెస్ తరపున అందజేయడం జరిగిందని, ఎర్రచందనం మొక్కలు కావలసిన వారు 9985642142 కు ఫోన్ చేసి తీసుకోవచ్చని " అన్నారు. ఈ కార్యక్రమంలో కేపీఎన్ ఎంటర్ప్రైజెస్ అధిపతి లాటుకూరి క్రాంతికుమార్, మేనేజింగ్ డైరెక్టర్ చెన్నూరి నాగరాజు, లాటుకూరి సుహాంత్ లతో పాటు అధిక సంఖ్యలో పత్రికా విలేకరులు పాల్గొన్నారు.

## 16 న సాఫ్ట్ బాల్ సబ్ జూనియర్స్ జిల్లా ఎంపిక పోటీలు

**జ్యోతి నగర్ అక్టోబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



జిల్లా స్థాయి బాలబాలికల సాఫ్ట్ బాల్ ఎంపిక పోటీలు ఈనెల 16న బుధవారం ఉదయం 9 గంటలకు గోదావ రిఖని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు నిర్వహ ణ కార్యదర్శి భాషాబోయిన వాసు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు 01-01-2010 , 01-01-2014 జన్మించిన వారు అర్హులని పేర్కొన్నారు పూర్తి వివరాలకు 89198 85111 లో సంప్రదిం చాలని వాసు పేర్కొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో సోయా అమ్ముకోవాలి: ఎమ్మెల్యే కాంతారావు



**మద్నూర్ /అక్టోబర్ 14 (అక్షరం న్యూస్ – కామారెడ్డి )**

మద్నూర్ మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ లో ఎమ్మెల్యే కాంతారావు ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది. సోమవారం రోజున మార్కెట్ యార్డు ఆవరణలో ఆరా బెట్టుకున్న సోయాలను ఎమ్మెల్యే కాంతారావు స్వయంగా పర్యవేక్షించడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి రైతన్నలతో సోయా పంట సాగు విధానం, దిగుబడి, రైతుల ద్వారా తెలుసుకున్నారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కలగాలని, రైతులు దళారులకు తక్కువ ధరకు అమ్ముకొని మానసికంగా బాధ పడకుండా నేరుగా ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేస్తున్న కేంద్రాలలో సోయాలను అమ్ముకొని అధిక లాభర్జనలు పొంది రైతు వారి కుటుంబం సుఖ సంతోషాలతో, ఆనందోత్సవం ఉండాలని పంటలను మంచిగా పండించి లాభర్జనలు పొందాలని కోరారు.

ఎమ్మెల్యే కాంతారావు తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దరస్వర్ సాయిలు, మాజీ జడ్పీటీసీ సాహెబ్ రావు, సాయి పటేల్, రమేష్ వాటనల్ వార్, హన్మాండ్లు స్వామి, రామ్ పటేల్, బాలు,, మార్కెట్ కమిటీ కార్యాలయం సిబ్బంది, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హమాలీలకు దుస్తులు పంపిణీ...




**ఖమ్మం/వైరా అక్టోబర్ 14 (అక్షరంన్యూస్)**

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ రాయపూడి నారాయణరావు కుమారుడు రాయపూడి అయ్యప్ప పుట్టినరోజు సందర్భంగా వైరాలో పదిమంది హమాలీలకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి లయన్ మెంబర్ పెళ్లిరోజు పుట్టినరోజు వేడుకల్లో భాగంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం కేక్ కటింగ్ చేసి అయ్యప్పకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమాల్లో ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వర రావు కోశాధికారి మరికంటి రాంగోపాల్ జోన్ చైర్మన్ పెనుగొండ ఉపేందర్ రావు ఏపూరి రాజారావు కొల్లా రాంబాబు చెరుకూరు శ్రీనివాసరావు మిట్టపల్లి సత్యంబాబు రాయపూడి వెంకటేష్ కట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో ఘనంగా బతుకమ్మ నిమజ్జనం..

### ఆటపాట కోలాట లతో మహిళల సందడి...

**ఖమ్మం/వైరా అక్టోబర్ 14 (అక్షరంన్యూస్)**

వైరా శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయం గాంధీచౌక్ లో 13వ వార్డ్ లో 12 రోజులు కొలువుదీరిన బతుకమ్మ తల్లిని ఆడపడుచులు ఆడి పాడి కోలాటాలతో సందడితోనిమజ్జనం చేసి సాగనంపారు 'తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించే బతకమ్మ పండుగ మహిళలు పూల తొ చేసిన బతుకమ్మలను అందంగా పేర్చారు భక్తితో చేసిన పసుపు గౌరమ్మను గుమ్మడి పువ్వు గౌరమ్మను బతుకమ్మ శిరస్సు భాగంతో నిలిపారు. జ్యోతిని వెలిగించి ఫలహారాలతో సహా ఒక చోటకు బతుకమ్మలను చేర్చారు పేర్చిన బతకములను ఉంచి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో చుట్టూ తిరిగి పాటలు పాడుతూ మహిళలు సంప్రదాయ బద్ధంగా బతుకమ్మలను ప్రాంగణంలో ఉంచి చప్పట్లు కొడుతూ కోలాటాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు అందమైన బతుకమ్మలతో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మ లను ఎత్తుకొని ప్రధాన వీధుల గుండా మహిళలు బతుకమ్మను తలపై పెట్టుకుని బతుకమ్మను వైరా రిజర్వాయర్ కు తీసుకొని వచ్చారు పోయి రావమ్మ గౌరమ్మ మళ్లీ వచ్చే ఏడాదికి మళ్ళీ రావమ్మా అంటూ నీటిలో వదిలి పూజించారు. అనంతరం మహిళలు పసుపు గౌరమ్మ తీసుకొని వాయనం తీసుకొని ప్రసాదాలను ఇచ్చిపుచ్చుకొని ఇచ్చినవమ్మ వాయనం పుచ్చుకుంటినమ్మ వాయనం తీసుకున్నారు అనంతరం బతుకమ్మను కీర్తిస్తూ ఇంటికి చేరారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ గణపతి యూత్ సభ్యులు కొప్పు రావూరి ఝాన్సీ రాయపూడి రజిని మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు మాదినేని నాగరాణి నాగమణి రామనారాయణ ఊరుకొండ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ వృత్తి సాధించిన బస్వారాజ్‌కు గ్రామస్థుల అభినందనాలు



**మద్నూర్ / అక్టోబర్ 14 (అక్షరం న్యూస్ – కామారెడ్డి )**

కామారెడ్డి జిల్లా రాష్ట్ర సరిహద్దు మద్నూర్ ఉమ్మడి డో%శీ%గ్లీ నూతన మండలం మాధన్ హిప్పరగా గ్రామానికి చెందిన బస్వారాజ్ డియస్సిలో ఉపాధ్యాయ వృత్తి సాధించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించడం జరిగిందని గ్రామ మాజీ సర్పంచ్ రాజు పటేల్ తెలిపారు. సోమవారం రోజున మాధన్ హిప్పరగా లో మాజీ సర్పంచ్ రాజు పటేల్ మరియు గ్రామస్థులు ఉపాధ్యాయ వృత్తి సాధించిన బస్వారాజ్ కు శుభాకాంక్షలు తెలుపుతూ శాలువా, పూల మాల తీపి పదార్థాలు తినిపించి అభినందించడం జరిగింది. మాజీ సర్పంచ్ రాజు పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన డియస్సిలో గ్రామానికి చెందిన బస్వారాజ్ ఎజీటి ఉధ్యాయుడిగా ఉద్యోగం సాధించడం జరిగిందని తెలిపారు. బస్వారాజ్ చిన్నపటి నుండి క్రమ శిక్షణ, పాఠశాలలో ఉధ్యాయుల యొక్క ఆదేశాలు పాటిస్తూ ఇంటి వద్ద కొంత సమయం తీసి చదువు అలవాటు ఏర్పార్చుకొని చదువులో ముందంటల ఉన్నాడని తెలిపారు. ఉపాధ్యాయ శిక్షణ ( డి. ఏడ్ ) పూర్తి చేసుకొని గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో విద్య వాలంటీర్ గా విధులు నిర్వహించి గ్రామానికి చెందిన విద్యార్థులకు బేసిక్ శిక్షణ, చదువు పట్ల ఆసక్తి, క్రమ శిక్షణ, విద్యార్థులలో పోటీతత్వ లక్షణాలు ఏర్పార్చడం, ఇంటి వద్ద విద్యార్థులు హోమ్ వర్కు తదితర అంశాలు విద్యార్థులకు ఏర్పార్చిన విషయాన్నీ తెలియజేశారు. 2024 డియస్సిలో ఎలాగైనా ఒక ఉపాధ్యాయ వృత్తి సాధించి గ్రామ పేరు ప్రక్యత సాధించే విధంగా ఇష్టం, కష్టపడి చదువు చేపట్టి ఉపాధ్యాయ వృత్తి సాధించడం పట్ల గ్రామానికి చెందిన విద్యార్థులు బస్వారాజ్ కు ఆదర్శంగా తీస్కొని అయన యొక్క సూచనలు, సలహాలు తీస్కొని మిగతా విద్యార్థులు కూడా పోటీతత్వ లక్షణాలు ఏర్పార్చుకొని చదువు కొనసాగించాలని కోరారు. సన్మాన కార్యక్రమం లో మాజీ సర్పంచ్ రాజు పటేల్, హన్మంత్ బీరదార్ సంజు, సోమనాథ్, లక్కవార్ ప్రకాష్, సిద్దీన్ వార్, అశోక్ డాంగే, సంజీవ్, మాదరావ్ సార్, తదితరులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మాజీ జెడ్పీటీసి మృతి.... పరామర్శించిన నాయకులు



**మెదక్ బ్యూరో, పెద్దశంకరంపేట్, అక్టోబర్ 14(అక్షరం న్యూస్):**
నారాయణఖేడ్:నియోజకవర్గం శంకరంపేట్ మండలం మల్కాపూర్ గ్రామ ఆప్తుడు మాజి జడ్పీటీసీ విజయరామరాజు అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని వారికి కుటుంబ సభ్యులకు పరామర్శించి అంత్యక్రియలకు హాజరైన పట్లోల చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి..ఈ రోజు మల్కాపూర్ గ్రామం చెందిన నాయకులు మాజీ జడ్పీటీసీ విజయ రామారాజు అనారోగ్యం తో మృతి చెందిన విషయం తెలుసుకొని కుటుంబ సభ్యులకు పరామర్శించి ధైర్యంగా ఉండాలని చెప్పి అత్యక్రియలకు హాజరైన పట్లోల చంద్రశేఖర్ రెడ్డి డీసీసీ ప్రధాన కార్యదర్శి. వారితో పాటు మధుసూదన్ మండలం పార్టీ అధ్యక్షులు.సాయి రెడ్డి. రాంచేందర్ మాజీ ఎంపీటీసీ లు.నారగౌడ్. ఆర్ ఎన్ సంతోష్ .పెర్మడ్ల. నాయకులు తదితరులు ఉన్నారు.

## నర్సాపూర్ లో రాఘవేంద్ర హెూటల్ ప్రారంభం....
## హాజరైన ప్రముఖులు



**మెదక్ బ్యూరో, నర్సాపూర్, అక్టోబర్ 14(అక్షరం న్యూస్):**
నర్సాపూర్ పట్టణంలో శ్రీ రాఘవేంద్ర హెూటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి రాజిరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టిపీసీసీ రాష్ట్ర నాయకులు రవీందర్ రెడ్డి, నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేష్, నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, నర్సాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు అశోక్ గౌడ్, మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రామ గౌడ్,మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు శివ ప్రసాద్ గౌడ్, నాయకులు సుధీర్ కుమార్ గౌడ్, నరేష్, విజయ్ కుమార్, రాజేందర్,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ ఒడిలోకి గౌరమ్మ

**-మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ వేడుకలు**



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ,అక్టోబర్ 14 (అక్షరం న్యూస్):**
కలవారి కోడలా ఉయ్యాలో... కనక మహాలక్ష్మి ఉయ్యాలో... చిత్తూ చిత్తూల బొమ్మా... శివునీ ముద్దులా గుమ్మ...అంటూ మహిళలు ఆనందాలతో ఆట, పాటలతో సద్దుల బతుకమ్మను గంగమ్మ ఒడికి సాగనంపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో దసరా తర్వాత బతుకమ్మ పండుగను నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది కాగా సోమవారం మహిళలు సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుండి వివిధ రకాల పూలతో బతుకమ్మలను తయారుచేసి, సాయంత్రం సమయంలో మండల కేంద్రంలోని కూడళ్ల వద్ద బతుకమ్మలను ఉంచి ఎంతో సంబరంగా ఆటపాటలతో బతుకమ్మ వేడుకలు కనుల విందుగా జరుపుకున్నారు. బతుకమ్మ ఆటపాటలతో ఊరిలోని బతుకమ్మ కుంటల వద్దకు బతుకమ్మను తీసుకెళ్ళి,పోయి రా బతుకమ్మ పోయి రా,అంటూ బతుకమ్మను నీళ్లల్లో వదిలి అనంతరం ఒకరికొకరు వాయినాలిచ్చుకొని బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు.

## రాజకీయ జోక్యం లేకుండా ఇందిరమ్మ కమిటీలు వేయాలి ...


### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 14 (అక్షరంన్యూస్)**
తల్లాడ స్థానిక సిపిఎం ఆఫీసులో పార్టీ మండల కమిటీ సమావేశం సేలం సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ పేదలకు ఇచ్చే ఇళ్ల పథకంలో రాజకీయం జోక్యం ఉండరాదని గత 15 సంవత్సరాలుగా ఇల్లు కోసం ఎదురుచూస్తున్నా పేదలకు లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం వలన నిజమైన పేదలు నష్టపోయే ప్రమాదం ఉందని కమిటీలు పారదర్శకంగా గ్రామసభల ద్వారా నిబంధనల ప్రకారం వేయాలని పేదలందరికీ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుని ఇళ్ళను మంజూరు చేయాలని గతంలో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇచ్చిన పద్ధతిలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసి ప్రభుత్వంపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్ జిల్లా నాయకులు తాతా భాస్కరరావు మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వర రావు నల్లమోతు మోహన్ రావు సేలం పకీరమ్మ సత్తెనపల్లి నరేష్ పులి వెంకట నరసయ్య కళ్యాణపు కృష్ణయ్య పులి కృష్ణయ్య ఆదూరు జీవరత్నం చల్లా నాగేశ్వరరావు ముచింతల చెన్నయ్య రాజబోయిన సైదులు షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# భూక్యా సాగర్ నాయక్ మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

### కానిస్టేబుల్ సాగర్ కుటుంబానికి న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ని కలిసి వినతి పత్రం ఇచ్చిన సేవాలాల్ సేన జిల్లా కమిటీ



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ అక్టోబర్.14/ అక్షరం న్యూస్**
భూక్యా సాగర్ నాయక్ మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని సేవాలాల్ సేన జిల్లా కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడి నీ విరమించుకొన్న నాయకులు ఎస్పీ రోహిత్ రాజు ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భూక్యా సాగర్ నాయక్ మరణానికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, భూక్యా సాగర్ కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, సాగర్ నాయక్ భార్యకు గ్రూప్-2 ఉద్యోగం ఇవ్వాలని, వారి పిల్లలకు ఉచిత విద్య అందించాలని, ఏదైతే భూక్య సాగర్ నాయక్ తన వాంగ్మూలంలో ప్రస్తావించిన పేర్లను పరిగణలోకి తీసుకొని వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు, పీడీ యాక్ట్ కేసు పెట్టి వారిని కఠినంగా శిక్షించాలని సేవలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, సేవలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ధరావత్ ప్రేమ్చంద్ నాయక్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, సేవాలాల్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు శీను నాయక్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు భూక్యా రవి రాథోడ్, రాష్ట కార్యదర్శి భూక్యా శీను నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడ్యా వెంకటేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ రమేష్ నాయక్, లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షులు బోడ బాలు నాయక్, ఇల్లందు మండల అధ్యక్షుడు వాంకుడు రమేష్ నాయక్, బూర్గంపాడు మండల అధ్యక్షులు సపవట్ సీతారాం నాయక్, బూర్గంపాడు ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్, రైతుసేన అధ్యక్షులు బద్రు నాయక్, విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేష్ నాయక్, పాల్వంచ మండల అధ్యక్షులు ధరం సోత్ పవన్ కళ్యాణ్ నాయక్, జూలూరుపాడు మండలాధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉజ్వల-భవిష్యత్-ఉద్యోగుల పాత్ర

### కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్





**జ్యోతి నగర్ అక్టోబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే సింగరేణి సంస్థ పురోగతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క నాయకత్వంలో కోల్ బెల్ట్ ప్రాంత ప్రజాప్రతినిధిగా రామగుండం ఎమ్మెల్యేగా నిరంతరం కృషి చేయడం జరుగుతుంది అని రామగుండం ఎమ్మెల్యే మాఖాన్ సింగ్ అన్నారు. ఓసిపి శ్రీ కృషి భవన్ సోమవారం వద్ద సింగరేణి సంస్థ ఏర్పాటు చేసిన సింగరేణి ఉజ్వల భవిష్యత్తు ఉద్యోగుల పాత్ర అనే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనంగా స్వాగతం ఐఎన్టీయూసీ యూనియన్ నాయకులు గజమాలతో సింగరేణి ఆర్జీవన్ జిఎం ఆర్జి టు జిఎం ఇతర సింగరేణి అధికారులు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికులు ప్రమాదవశాత్తు గనిలో మరణించినట్లయితే కోటి రూపాయల ప్రమాద బీమా ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దే అని అన్నారు. సింగరేణి సంస్థ ప్రైవేటీకరణ చేయొద్దు అని అధికారంలో లేకముందు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేటీకరణ అడ్డుకొని సింగరేణి సంస్థను కాపాడింది కాంగ్రెస్ ప్రభుత్వం ఒడిస్సా రాష్ట్రంలోని నైని బొగ్గు బ్లాక్ విషయంలో జాప్యం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సింగరేణి సంస్థ చైర్మన్ బలరాం గారు అక్కడి వెళ్లి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి తో మాట్లాడి నైని బొగ్గు బ్లాక్ ద్వారా ఉత్పత్తికి కృషి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వ సింగరేణిలో తాడిచెర్ల బొగ్గు బ్లాక్-1 నీ అప్పుడున్న టిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ దగ్గర వ్యక్తులకి అమ్మడం జరిగింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ తో మాట్లాడి తడిచెర్ల బొగ్గు బ్లాక్-2 కు అనుమతులు తీసుకురావడం జరిగింది సింగరేణి సంస్థ పురోగతిలో భాగంగా ఒక బొగ్గు రంగంలోనే కాకుండా విద్యుత్, సోలార్, జల విద్యుత్ రంగములో వెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికను రచించడం జరిగింది అందులో భాగంగా సింగరేణి సంస్థ రామగుండం లో సింగరేణి, జెన్కో సంయుక్తంగా 1ఐ800 మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పబోతుంది, రామగుండం మేడిపల్లి ఓసిపిలో జలవిద్యుత్ ద్వారా 500 మెగావాట్లు, జైపూర్ పవర్ ప్లాంట్ ద్వారా మరో 800 మెగావాట్ల విద్యుత్ కేంద్రానికి శ్రీకారం చుట్ట బోతుంది సింగరేణి కార్మికులు ఎంతో కష్టపడి అత్యధిక లాభాలను సాధించడం జరిగింది వారి కష్టాన్ని గుర్తిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం 33% లాభాలవాటును ప్రకటించడము జరిగింది తద్వారా సింగరేణి కార్మికునికి లక్ష 90 వేల రూపాయలు రావడం జరిగింది, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ 5000 రూపాయలని ఇవ్వడం జరిగింది సింగరేణి సంస్థ బి ఎఫ్ ఆర్ లో వెళ్లినప్పుడు సంస్థని కాపాడింది కాంగ్రెస్ ప్రభుత్వం.. పదేళ్లు పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి సంస్థని దివాలా తీయించింది 25 వేల కోట్ల బకాయిలు సింగరేణి సంస్థకు రావలసిందిగా కెసిఆర్ ప్రభుత్వం ఆ డబ్బులను ఇవ్వకుండా వాడుకుంది.. సింగరేణి సంస్థ ద్వారా కార్మిక వర్గానికి త్వరలోనే సొంతింటి పథకం అమలు జరిగేలా అంతేకాకుండా కాంటాక్ట్ కార్మికులకి హైపవర్ వేతనాలు వచ్చేలా కృషి చేస్తానని చెప్పడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి సంస్థ ఉజ్వల భవిష్యత్తుకి భరోసా అని కార్మిక వర్గానికి రక్షగా ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రామగుండం ఏరియా వన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ , ఏ సి పి రమేష్ ,సింగరేణి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది

# నిరుద్యోగ యువతకు ఉపాధి శిక్షణ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ కోయ హర్ష ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**జి ఏం ఆర్ సంస్థ ఉచిత శిక్షణ కి హైదరాబాద్ వెళ్తున్న నిరుద్యోగ యువతి, యువకులను బస్సు ఎక్కించి జండా ఊపిన శుభాకాంక్షలు తెలిపిన :రాజ్ ఠాకూర్**

**సింగరేణి ఆర్జి 1 ఆధ్వర్యంలో నిర్వహించిన యువతకు ఉపాధి శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**






**జ్యోతి నగర్ అక్టోబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ప్రస్తుతం మార్కెట్ పరిస్థితులలో మనకు నైపుణ్యాలు ఉంటేనే మంచి ఉపాధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ కోయ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం లోని సింగరేణి ఆర్జి 1 ఆధ్వర్యంలో నిర్వహించిన యువతకు ఉపాధి శిక్షణ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, యువతకు నైపుణ్య శిక్షణ అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగా సింగరేణి ఆధ్వర్యంలో నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని రామగుండంలో ఏర్పాటు చేశామని అన్నారు.రామగుండంలో ఏర్పాటుచేసిన నైపుణ్య శిక్షణ కేంద్రం ద్వారా యువతకు ఉపాధి లభించేలా అవసరమైన నైపుణ్యాలు అందిస్తున్నామని, ఎల్%డ%టీ, ఐసిఐసి వంటి ప్రముఖ సంస్థల సహకారంతో యువతకు మార్కెట్ లో డిమాండ్ ఉన్న నైపుణ్యాలను శిక్షణ అందిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.యువత నైపుణ్యాలు నేర్చుకునేందుకు ముందుకు రావాలని అన్నారు. వచ్చే రెండు నెలలు అగ్ని వీర్ నోటిఫికేషన్లు కూడా వస్తాయని, ఇందులో పాల్గొనాలి అనుకున్న యువకులకు అవసరమైన శిక్షణ అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు.యువత దగ్గర మంచి నైపుణ్యాలు ఉంటే ఉపాధి లభిస్తుందని, మార్కెట్ లో మనకు మంచి డిమాండ్ ఉంటుందని, నైపుణ్యాలను మనం ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ చేసుకోవాలని అన్నారు. లిరామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్లి మాట్లాడుతూ , జీఎంఆర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో 150 మంది యువకులకు నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత యువతకు ఉపాధి కల్పన పై ప్రత్యేక శ్రద్ధ వహించామని అన్నారు.60 వేల మంది పైగా యువతకు ప్రభుత్వం ఉద్యోగాల నియామక పత్రాలు అందించిందని, లక్షల మందికి పైగా అవుట్సోర్సింగ్ ఉద్యోగాలు కల్పించామని అన్నారు. గతంలోని పేపర్ లీకేజీ సమస్యలను పరిష్కరించి పారదర్శకంగా పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు.మన ప్రాంతంలో చదువుకున్న యువతకు ఉపాధి అందించేందుకు గల అన్ని ప్రయత్నాలు చేస్తామని అన్నారు. గ్రాడ్యుయేట్లు, ఇంజనీర్లు కూడా నైపుణ్యాలు లేకపోవడం వల్ల ఉపాధి లేకుండా ఉన్నారని, వీరికి అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేందుకు ప్రభుత్వ తరపున చర్యలు చేపట్టామని అన్నారు.యువతకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ సైతం ఏర్పాటు చేస్తుందని అన్నారు. ప్రతి నియోజకవర్గ పరిధిలో స్కిల్ అభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో జిఎం ఆధ్వర్యంలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తామని అన్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి ఆధ్వర్యంలో రామగుండంలో ఐటి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు.రామగుండం ప్రాంతంలో ఉన్న ఎన్టిపిసి, సింగరేణి, మెడికల్ కాలేజ్, ఆర్.ఎఫ్.సి.ఎల్ లో స్థానికులకు ఉపాధి కల్పించేలా చూడాలని ఎమ్మెల్యే కలెక్టర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ల . జి.1 జి యం.లలిత్ కుమార్, రామగుండం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం .రమేష్, ఆర్జి 1 సి.ఎం.ఓ.ఏ.ఐ. అధ్యక్షులు బి మల్లేశం, ఎస్.ఈ.డబ్ల్యూ.ఏ అధ్యక్షులు డి అనిత లలిత్ కుమార్, సంబంధిత అధికారులు, కార్పొరేటర్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాత సిపిఎం రోడ్ ను (ఆంధ్రాబ్యాంక్) వన్ వే చేయండి...ట్రాఫిక్ ఏసిపికి సిపిఎం వినతిపత్రం...



**ఖమ్మం/తల్లాడ అక్టోబర్ 14 (అక్షరంన్యూస్)**

పాత బస్టాండ్, రైల్వే స్టేషన్, కమాన్ బజార్ వెళ్లటానికి ప్రధాన రోడ్ గా పాత సిపిఎం ఆఫీస్ రహదారి వుంది అని, నిత్యం వేలాది వాహనాలు ఈ రోడ్ మీద వెళ్ళటం ఫలితాంగా ట్రాఫిక్ జామ్ అవుతుంది అని కావున వెంటనే వన్ వే గా చేయాలని కోరుతూ సిపిఎం పార్టీ టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం ట్రాఫిక్ ఏసిపి కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్ మాట్లాడుతూ పాత సిపిఎం పార్టీ ఆఫీసు లైన్ లో ప్రధానమైన హాస్పిటల్స్ వున్నాయి అని, చిన్న రోడ్ కావడంతో ద్విచక్రవాహనం మీద వాహనదారులు వెళ్లటానికి కూడా తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు ఆందోళన వ్యక్తం చేశారు. అంబులెన్సు లకు కూడా ఇబ్బందులు ఏర్పడి ఒక్కో సందర్భంలో పేషెంట్ల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది అని తెలిపారు. ఎన్ ఎస్ టీ రోడ్ మీద నుంచి వచ్చే ప్రతి వాహనం ఈ రహదారి మీదుగా రావడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం అవుతుంది అని పేర్కొన్నారు. వెంటనే ఈ రోడ్ పై వన్ వే ఏర్పాటు చేయాలని తద్వారా కొంత మేరకు అయినా ట్రాఫిక్ తగ్గించవచ్చు అని సూచించారు. అవకాశం వుంటే వైరా రోడ్ ట్రాఫిక్ పోలీస్ నుంచి డైరెక్టర్ గా సిగ్నల్ పెడితే పాత బస్టాండ్, రైల్వే స్టేషన్ కు వెళ్ళే వాహనాలు ట్రాఫిక్ పోలీస్ మీదుగా వెళ్ళితే సిపిఎం పాత ఆఫీస్ పై ట్రాఫిక్ తగ్గించవచ్చు అని తెలిపారు. నగరంలో పలు చోట్ల ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడం ద్వారా ట్రాఫిక్ సమస్యలు తగ్గించడం కోసం ప్రయత్నాలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఏసిపి బి శ్రీను వాసులు మాట్లాడుతూ పాత సిపిఎం ఆఫీస్ రోడ్ లో త్వరలో వన్ వే పెడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, ఉపేందర్, సిహెచ్ భద్రం, బి. సాగర్, గుమ్మడి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పెండింగ్ దరఖాస్తులను స్పీడ్ గా పరిష్కారం...!

## ..జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు అదేశం .



**మెదక్ బ్యూరో, అక్టోబర్ 14(అక్షరం న్యూస్):**

తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం పెండింగ్ ధరణి అర్జీలను స్పెషల్ డ్రైవ్ పద్ధతిలో పరిష్కరించడానికి జిల్లాలోని సమస్త రెవెన్యూ యంత్రాంగం నిమగ్నమై యున్నదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం ధరణి పెండెన్సీ నివేదికలపై సంబంధిత జిల్లాలోని ఆర్డీవోలు తాసిల్దారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ పలు ఆదేశాలు జారీ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పెండెన్సీ పై సంబంధిత ఆర్డీవోలు తాసిల్దారులు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని ఇంకా మిగిలిన దరఖాస్తులను కూడా అతి త్వరలో పరిష్కరించడానికి జిల్లా రెవెన్యూ యంత్రాంగం కృషి చేయాలన్నారు.ప్రతి సోమవారం నాడు అన్ని తహాశీల్దారు కార్యాలయాలలో , రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాలలో కూడా ప్రజావాణి పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న సందర్భంలో ప్రజలందరూ , ధరణి సమస్యలు ఉంటె సంబందిత తహాశీల్దారు లేదా రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాలలో సోమవారం రోజున ప్రజావాణిలో సంబందిత కార్యాలయాలలో సంప్రదించుకునేలా ప్రజలకు అవకాశం కల్పించాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో జిల్లాలోని ఆర్డీవోలు తాసిల్దారులు పాల్గొన్నారు

# గుత్తా వీరయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన... డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని



**ఖమ్మం/వైరా అక్టోబర్ 14 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా వైరా మండలం రెబ్బవరం గ్రామంలో శ్రీ కోదండ రామస్వామి దేవాలయానికి కోటి రూపాయల విలువైన మూడున్నర ఎకరాలు భూమి దానం చేసిన స్వర్గీయ గుత్తా వీరయ్య విగ్రహాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని ఆవిష్కరించారు. రెబ్బవరం గ్రామానికి చెందిన గుత్త వీరయ్య కోటి రూపాయల విలువైన తను సాగు చేస్తున్న మూడున్నర ఎకరాల భూమిని గ్రామంలోని శ్రీ కోదండ రామస్వామి దేవాలయానికి విరాళంగా అందజేశారు. గత ఆరు నెలల క్రితం గుత్తా వీరయ్య అనారోగ్యంతో మృతి చెందారు. వీరయ్య దంపతులకు ఒక్కగానొక్క కుమార్తె చిన్నతనంలో మృతి చెందడంతో వీరయ్య తనకున్న ఆస్తిని గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయానికి దానం చేయాలని నిశ్చయించుకొని కమిటీ నిర్వాహకులకు భూమి పత్రాలను అందజేశారు. దేవాలయానికి భూమి విరాళం అందజేసిన దాత మృతి చెందడంతో రామాలయ కమిటీ ఆధ్వర్యంలో దేవాలయం ఎదురుగా విగ్రహం ఏర్పాటు చేసి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని చేత విగ్రహాన్ని ఆవిష్కరింప చేశారు. ఈ సందర్భంగా మల్లు నందిని మాట్లాడుతూ కోదండ రామస్వామి దేవాలయానికి భూమిని దానం చేసిన స్వర్గీయ గుప్త వీరయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా వీరయ్య సతీమణిని గ్రామస్తులను రామాలయం కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో సాదం రామారావు, గుత్తా వెంకటేశ్వర్లు, పసుపులేటి మోహనరావు, శీలం వెంకటరామిరెడ్డి, పల్లపు కొండలు, మాట్టూరి కృష్ణారావు, వేల్పుల మురళి,గుత్తా రామారావు,దాసరి దానియేలు, గుత్తా నరసింహారావు, చల్లా సతీష్,శీలం నర్సిరెడ్డి, బత్తుల శ్రీను,రామకృష్ణ, శ్యాంసుందర్, కామ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో

## దుర్గామాత అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన... డీప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ తలైవి మల్లు నందిని విక్రమార్క





**ఖమ్మం/వైరా అక్టోబర్ 14 (అక్షరంన్యూస్)**

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన డీప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ తలైవి మల్లు నందిని విక్రమార్క అనంతరం బతుకమ్మ ఎత్తుకుని మహిళలతో కలిసి ఆడిపాడి ఉత్సాహపరిచారు వారితో పాటు వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీలో ఘనంగా దుర్గామాత శోభాయాత్ర



**.జ్యోతి నగర్ అక్టోబర్ 14 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కృష్ణానగర్ కాలనీ రాధాకృష్ణ దేవాలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాన్ని కాలనీలో ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. సోమవారం దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాధాకృష్ణ దేవాలయం నుండి కృష్ణా నగర్ కాలనీలో వీధి వీధిన జరిపిన శోభాయాత్రలో స్థానిక మహిళ భక్తులు యువతి యువకులు భక్తి గీతాలు కోలాటాలను నృత్యాలతో కాలనీలోని వీధులలో ఊరేగింపు నిర్వహించారు.ఇంటింటా దుర్గామాతకు మంగళ హారతులతో స్వాగతం పలికారు, అనంతరం దుర్గామాతను సమీప గోదావరి నదిలో నిమజ్జనం జరిపేందుకు తరలించారు ఈ కార్యక్రమానికి రాధాకృష్ణ దేవాలయ కమిటీ నాయకులు వేణు మ లాని సురేష్, బండారు శ్రీనివాస్ తో పాటు స్థానిక రాధాకృష్ణ దేవాలయ కమిటీ నాయకులు స్థానికులు పాల్గొన్నారు

# పేదల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి కృషి

## సిపిఐ జిల్లా కార్యదర్శి,మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)అక్టోబరు 14:**

పేదల పక్షాన నిలుస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు చేస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.రాజారెడ్డి అన్నారు. మండలంలోని కంచనపల్లి గ్రామంలో సోవ వారం జరిగిన సిపిఐ ముఖ్య కార్యకర్తల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ కార్మికులు, రైతుల సంక్షేమం కోసంపోరాటాల ద్వారా కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా రాజారెడ్డి సమక్షంలో గ్రామానికి చెందిన పసుల డానియల్,నాల్కపల్లి దావిద్, కందుకూరి మల్లేష్, గొంగళ్ల వెంకటయ్య, సుద్దాల యాదగికి కుటుంబ సభ్యులు సిపిఐలో చేరారు. కార్య క్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, మండల కార్యదర్శి కావటి యాదగిరి మండల నాయకులు వెంకటేశ్వర్లు, జెనిగల ఆంజనేయులు, చాడా ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# జీవో నంబర్ 18 ను సవరించి ఇంటిటి సర్వేలో ముస్లిం మైనారిటీలను చేర్చాలి

## ఎస్సీ, ఎస్టీల కన్న అద్వాన్నంగా ముస్లిం మైనారిటీల స్థితి మైనారిటీ జిల్లా అధ్యక్షులు :ఎం.డీ.యాకూబ్ పాషా



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ అక్టోబర్.14/ అక్షరం న్యూస్:**

రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటి సర్వేలో భాగంగా చేపట్టనున్న సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వేలో ముస్లిం మైనార్టీ వర్గాలను కూడా చేర్చాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా సోమవారం నాడు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ, ఎస్టీల కన్న ముస్లిం మైనారిటీల స్థితిగతులు అధ్వాన్నంగా ఉన్నాయని గతంలో పలు సర్వేలు పేర్కొన్నడం జరిగిందనీ, ఈ సర్వేలన్నీ కేంద్రం లోని గత కాంగ్రెస్ హాయంలోనే ఏర్పాటు చేయబడినవే అన్నారు. కాని, రాష్ట్రం లో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఏస్సీ, ఏస్టీ, బీసీ లకు చేపడుతున్న ఇంటింటి సర్వే లో ముస్లిం మైనారిటీ లను కూడా జత చేసినట్లైతే ముస్లిం మైనారిటీ వర్గాల సామాజిక , ఆర్ధిక మరియు విద్యా పరిస్థితుల సమగ్ర నివేదిక ఆధారంగా ముస్లింల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పాటుపడే అవకాశం ఉంటుందని కావున, ఈ నెల 10వ తేదీన జారీ చేయబడ్డ ఇంటింటి సర్వే జీవో నంబర్ 18 ను సవరించి ఈ సర్వేలో ముస్లిం మైనారిటీ వర్గాలను కూడా జత చేయాలని కోరారు.

# బహుమతులు అందజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు అన్నం బ్రహ్మారెడ్డి




**జఫర్ గడ్,అక్టోబర్14, అక్షరంన్యూస్ :**

సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా తమ్మడపల్లి (జి) గ్రామంలో మూడు విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అన్నం బ్రహ్మారెడ్డి అందజేశారు. మొదటి బహుమతి వేల్పుల యాదమ్మ రెండవ బహుమతి నక్క రజిత మూడవ బహుమతి పందిబోయిన లక్ష్మికి అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిట్టిమేళ్ల కృష్ణమూర్తి మాజీ ఎంపీటీసీ చిలువేరు శివయ్య మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మారపెల్లి ప్రభాకర్ ఉప సర్పంచ్ శేరిఫోద్దీన్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రాపర్తి చెంద్రయ్య ముఖ్య నాయకులు గుండెబోయిన రాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క అజేయ్ హాజ్మీయ దాసరి ఎల్లయ్య పందిబోయిన యాకయ్య కశిరబోయిన రాజు కొంతం సోమయ్య,స్టాలిన్ రాజయ్య సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్విస్ ఖాతాల జప్తు జరగలేదు.. హిండెన్‌బర్గ్ ఆరోపణలను ఖండించిన అదానీ గ్రూప్




అదానీ గ్రూప్‌పై అమెరికా షార్ట్‌సెల్లర్ కంపెనీ ఆరోపణలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఆ గ్రూప్‌తో సంబంధం ఉన్న 310 మిలియన్ డాలర్ల స్విస్ ఖాతాలను అక్కడి ప్రభుత్వం జప్తు చేసిందంటూ హిండెన్‌బర్గ్ ఆరోపించింది.అయితే, వీటిని అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించింది. అవన్నీ నిరాధార వార్తలని, కుట్రపూరితంగా ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టింది.అదానీ గ్రూప్‌తో సంబంధముందని చెబుతున్న కంపెనీలపై చేపట్టిన మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా, ఆరు స్విస్ ఖాతాల్లోని 310 మిలియన్ డాలర్ల (రూ.2,600 కోట్ల)కు పైగా నిధులను జప్తు చేసిందని స్విస్ వార్తా సంస్థ 'గోథమ్ సిటీ' తన కథనంలో పేర్కొంది. ఈ కథనానికి సంబంధించిన లింక్‌ను హిండెన్‌బర్గ్ 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. బ్రిటిష్ వర్జిన్ ఐలాండ్స్ (బీవీఐ), మారిషస్, బెర్ముడా వంటి పన్ను తక్కువగా ఉండే దేశాల్లోని ఆఫ్‌షోర్ ఫండ్‌లలో పలు ఆర్థిక అవకతవకలు జరిగాయని.. ఈ సంస్థలే 2021లో అదానీ షేర్లలో పెట్టుబడులు పెట్టాయని దర్యాప్తు వెల్లడించినట్లు ఆ కథనం పేర్కొందని హిండెన్‌బర్గ్ రాసుకొచ్చింది. ఆయా దేశాల్లోని ఫండ్‌లలో అదానీ గ్రూప్ ప్రతినిధి ఒకరు ఎలా పెట్టుబడులు పెట్టారన్నదీ, ఇటీవల విడుదలైన స్విస్ క్రిమినల్ కోర్టు రికార్డుల్లో ఉందని ఆరోపించింది. దీంతో ఈ పోస్ట్ కాస్తా వివాదాస్పదమైంది.ఈ క్రమంలోనే హిండెన్‌బర్గ్ ఆరోపణలపై అదానీ గ్రూప్ స్పందిస్తూ అధికారిక ప్రకటన విడుదల చేసింది. "ఆ నిరాధార ఆరోపణలను మేం నిస్సందేహంగా తిరస్కరిస్తున్నాం. అదానీ గ్రూప్ ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ ఏ స్విస్ కోర్టు విచారణను ఎదుర్కోవడం లేదు. మా కంపెనీ ఖాతాలపై ఏ అధికారులు కూడా న్యాయపరమైన చర్యలు తీసుకోవట్లేదు. ఆ కథనంలో పేర్కొన్న ఉత్తర్వుల్లోనూ మా గ్రూప్ కంపెనీల గురించి స్విస్ కోర్టు ప్రస్తావించలేదు. అంతేగాక, ఖాతాలకు సంబంధించిన వివరణ ఇవ్వాలంటూ మాకు ఎలాంటి నోటీసులు రాలేదు. మా విదేశీ ఖాతాలు పారదర్శకమైనవి. చట్టాలకు అనుగుణంగా మేం వాటిని నిర్వహిస్తున్నాం" అని అదానీ గ్రూప్ స్పష్టం చేసింది.హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలు అసంబద్ధం, అహేతుకమైనవి అని అదానీ గ్రూప్ తమ ప్రకటనలో పేర్కొంది. తమ కంపెనీ పరువుకు భంగం కలిగించేందుకు, మార్కెట్ విలువపై కోలుకోలేని నష్టాన్ని కలిగించేందుకే కావాలని కుట్రపూరితంగా ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టింది. ఈ ఆరోపణలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని వెల్లడించింది.

# బిజినెస్

## వేల సంఖ్యలో టీసీఎస్ ఉద్యోగులకు ఐటీ శాఖ పన్ను నోటీసులు




ప్రముఖ ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఆదాయపు పన్ను శాఖ పన్ను డిమాండ్ నోటీసులు పంపింది.సుమారు 30 నుంచి 40 వేల మందికి ఈ నోటీసులు అందినట్లు సమాచారం. మూలం వద్ద పన్ను కోతవిషయంలో వ్యత్యాసాలు ఉండడమే దీనికి కారణమని భావిస్తున్నారు. రూ.50 వేల నుంచి రూ. లక్ష వరకు పన్ను చెల్లించాలని ఆదాయపు పన్ను శాఖ ఆయా నోటీసుల్లో పేర్కొన్నట్లు ఓ ఆంగ్ల పత్రిక తన కథనంలో పేర్కొంది.సాఫ్ట్‌వేర్‌లో పొరపాటు వల్ల టీడీఎస్‌కు సంబంధించి వివరాలు ఆదాయపు పన్నుశాఖ పోర్టల్‌లో సరిగా అప్‌డేట్ కాకపోవడమే ఈ పరిస్థితికి కారణమని తెలుస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి పన్ను చెల్లింపుదారులు చెల్లించిన టీడీఎస్‌కు ఎలాంటి రికార్డులూ లేకపోవడంతో ఐటీ చట్టం సెక్షన్ 143 (1)కి లోబడి సెప్టెంబర్ 9న ఐటీ శాఖ ఈ నోటీసులు జారీ చేసింది. దీంతో ఉద్యోగులకు రావాల్సిన రిఫండ్లు సైతం నిలిపివేసినట్లు సమాచారం.ఐటీ శాఖ నోటీసులపై స్పందించిన టీసీఎస్.. అంతర్గతంగా ఉద్యోగులకు సమాచారం చేరవేసింది. ఈ నోటీసులకు స్పందించి ఎలాంటి చెల్లింపులూ చేయొద్దని సూచించింది. సంస్థ నుంచి తదుపరి సూచనలు వచ్చేంతవరకు ముందుకెళ్లొద్దని పేర్కొంది. ఈవిషయమై ఆదాయపు పన్ను శాఖ అధికారులతో చర్చిస్తున్నామని, త్వరలోనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అంతర్గతంగా సమాచారం చేరవేసినట్లు తెలిసింది.

## ఫ్లాట్‌గా ప్రారంభమైన దేశీయ మార్కెట్ సూచీలు

అంతర్జాతీయ మార్కెట్లోని మిశ్రమ సంకేతాల నడుమ దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. ఉదయం 9:30 గంటల సమయంలో సెన్సెక్స్ 188 పాయింట్లు కుంగి 82,773 వద్ద కొనసాగుతోంది.నిఫ్టీ 62 పాయింట్లు తగ్గి 25,326 వద్ద ట్రేడవుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.92 వద్ద ప్రారంభమైంది.నిఫ్టీ50 సూచీలో ఏషియన్ పెయింట్స్, దివీస్ ల్యాబ్స్, బజాజ్ ఫైనాన్స్, ఎంఅండ్ఎం, అదానీ ఎంటర్‌ప్రైజెస్, సన్‌ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, ఐటీసీ, అదానీ పోర్ట్స్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. టాటా మోటార్స్, టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, హిందాల్కో, నెస్లే, ఇండసిండ్ బ్యాంక్, బజాజ్ ఆటో, విప్రో, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, గ్రాసిమ్ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.32 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2597 డాలర్ల వద్ద కొనసాగుతోంది. అమెరికా మార్కెట్లు గురువారం లాభాలతో ముగిశాయి. నేడు ఆసియా-పసిఫిక్ సూచీలు మిశ్రమంగా ట్రేడవుతున్నాయి. గురువారం నాటికి విదేశీ సంస్థాగత మదుపర్లు నికరంగా రూ.7,695 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేయగా.. దేశీయ సంస్థాగత మదుపర్లు నికరంగా రూ.1,801 కోట్ల షేర్లను కొనుగోలు చేశారు.



# ఆరోగ్యం- మహాభాగ్యం

## బాబోయ్... ఏమిటీ మోత..!

కాలుష్యం అన్నమాట వినగానే దట్టంగా కమ్ముకున్న నల్లని పొగా, రసాయనాల వాసనలూ గుర్తొస్తాయి. కానీ చాపకింద నీరులా మరో కాలుష్యమూ వ్యాపిస్తోంది. మనకు తెలియకుండానే మన ఆరోగ్యాలను కబళిస్తోంది.అవును... వాయుకాలుష్యం లాగే శబ్దకాలుష్యమూ ప్రాణాంతకమే! ఇది ఏకంగా గుండెకే గురిపెడుతుంది మరి!శబ్దం లేనిదే మనిషి లేడు.అమ్మ కడుపులో పడింది మొదలు ఆఖరిశ్వాస వరకూ గుండె లబ్‌డబ్‌లు మనిషిని అంటిపెట్టుకుని ఉండే చప్పుడు.మాట్లాడితే... అది ఏ భాష అయినా, అర్థం కావాలంటే ఉచ్చారణ బాగుండాలి.ఏ పదాన్ని ఎక్కడ ఒత్తి పలకాలో, ఎక్కడ తేల్చాలో తెలియాలి.పాట పాడితే శ్రుతీ లయా ఉండాలి. సహవాయిద్యాల తోడుండాలి.శుభకార్యానికి బాజా భజంత్రీలు కావాలి. పండుగలూ వేడుకలూ వస్తే బాణసంచా కాల్చాలి. డప్పు మోగించాలి.అసలు శబ్దం లేనిదెక్కడ..! మనిషి ఎక్కడ ఉంటే అక్కడ ఏదో ఒక శబ్దం ఉంటుంది.కానీ... అన్ని శబ్దాలూ మనకు నచ్చుతాయా?నచ్చకపోవడమే కాదు, ప్రాణాంతకంగా మారుతున్న శబ్దాలూ ఎన్నో ఉన్నాయి. కొన్నేళ్ల క్రితం అమెరికాలో ఒక సర్వే చేశారు. మీ చుట్టుపక్కల మీకు నచ్చని విషయం ఏమిటీ అని అడిగితే 'ఇరుగూపొరుగూ కుటుంబాలు చేసే శబ్దం' అని చెప్పారట ఎక్కువమంది. సామాజికంగా అక్కడ ఎన్నో నియమాలుంటాయి. క్రమశిక్షణను అతిక్రమిస్తే జరిమానాలూ ఉంటాయి. అయినా అలా చెప్పారంటే- శబ్దం అంత ఇబ్బంది కలిగిస్తుంది మరి.చీటికీ మాటికీ తలనొప్పి వస్తోంటే కారణమేంటో అని పరీక్షలన్నీ చేయించుకుంటాం కానీ ఇంటెదురుగా ఆర్నెల్లుగా సాగుతున్న అపార్ట్‌మెంట్ నిర్మాణం తాలూకు చప్పుళ్లే దానికి కారణమని ఊహించం.కడుపులో గడబిడగా ఉంటే- పడనివి ఏమీ తినలేదే అని జుట్టు పీక్కుంటాం కానీ టపాకాయల మోత కడుపులో సృష్టిస్తున్న అలజడి అదని గుర్తించలేం.పాతికేళ్ల కుర్రాడి గుండె హఠాత్తుగా ఆగిపోతే- మాయదారి రోగాలని నిట్టూరుస్తాం కానీ పెళ్లి వేడుకకని పెట్టిన డీజే మోత ఆ గుండెని గట్టిగా తాకిందని అస్సలు అనుకోం.వాయుకాలుష్యమైతే శ్వాస సమస్యలు వస్తాయి కాబట్టి వెంటనే తెలుస్తుంది. నీటి కాలుష్యమైతే అప్పటికప్పుడు జీర్ణవ్యవస్థమీద ప్రభావం పడుతుంది కాబట్టి గబుక్కున ఆస్పత్రికి వెళ్తాం. కానీ శబ్దకాలుష్యం అలా కాదు. దాని ప్రభావాన్ని ప్రత్యక్షంగా చూపలేం కాబట్టి అది నిర్లక్ష్యానికి గురవుతోంది. సైలెంట్ కిల్లర్‌లా వ్యాపిస్తోంది.శబ్దాన్ని డెసిబెల్స్‌లో కొలుస్తారు. మన చుట్టూ ఉండే వాతావరణంలో రకరకాల శబ్దాలుంటాయి. అవి 20 డెసిబెల్స్ దాటనంతవరకూ మనిషి చెవికి ఆహ్లాదం కలిగిస్తాయి. పక్షుల కిలకిలారావాలూ వానజల్లులూ ఆకుల గలగలల్లాంటివి ఆ కోవలోకి వస్తాయి. మామూలు సంభాషణ 30- 50 మధ్య ఉండవచ్చు. అదే గట్టిగా ఓ ఉరుము ఉరిమితే 120 డెసిబెల్స్‌లో విన్పిస్తుంది. ఇవి ప్రకృతిసిద్ధమైన శబ్దాలు.



## మజ్జిగ అన్నం తింటే ఇన్ని సమస్యలు దూరమవుతాయా..



పెరుగు అన్నం అంటే చాలా మందికి ఇష్టం. ఎంతో ఇష్టంగా తింటూ ఉంటారు. చిన్న పిల్లలే కాదు.. పెద్ద వాళ్లు కూడా చాలా ఇష్టంగా పెరుగు అన్నం తింటూ ఉంటారు.పెరుగు అన్నం తినడం వల్ల ఆరోగ్యానికి చాలా మంచిది. శరీరానికి కావాల్సిన పోషకాలు లభిస్తాయి. అయితే పెరుగు అన్నం కంటే మజ్జిగ అన్నం తినడమే ఆరోగ్యానికి మరింత మంచిదట. మజ్జిగ శరీరాన్ని చల్లబరుస్తుంది. డీహైడ్రేట్ కాకుండా చేస్తుంది. కండరాలు ఆరోగ్యంగా, బలంగా, దృఢంగా ఉండేందుకు మజ్జిగ చాలా మంచిది. ఇందులో క్యాల్షియం కూడా మెండుగా లభిస్తుంది. దీని వలన దంతాలు, ఎముకలు బలంగా ఉంటాయి. మజ్జిగ అన్నంలో విటమిన్ బి12, ల్యాక్టిక్ యాసిడ్ లభిస్తాయి. ఇవి పొట్ట సమస్యలు రాకుండా చేస్తాయి. ఇతర లాభాలు కూడా చాలా ఉన్నాయి. మరి పెరుగు అన్నం తినడం వల్ల ఎలాంటి లాభాలు ఉన్నాయో ఇప్పుడు చూద్దాం.చర్మ ఆరోగ్యానికి మంచిది:మజ్జిగ అన్నం తినడం వల్ల చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది. ఇది చర్మ కణాలను పునరుత్పత్తి చేసేందుకు సహాయ పడుతుంది. దీని కారణంగా చర్మం కాంతివంతంగా ఉంటుంది. ముడతలు తగ్గి.. యవ్వనంగా ఉంటారు. మజ్జిగ తాగితే చర్మం మృదువుగా మారుతుంది. మజ్జిగ అన్నంత తింటే ముఖం మెరుస్తూ ఉంటుంది.ఎముకలు బలంగా:మజ్జిగ అన్నం తినడం వల్ల ఎముకలు గట్టి పడతాయి. ఎముకలు బలహీనంగా ఉండి బాధ పడుతున్నవారు మజ్జిగ అన్నం తింటే చాలా మంచిది. ముఖ్యంగా చిన్న పిల్లలకు ప్రతి రోజూ మజ్జిగ అన్నం పెట్టడం వల్ల వారు ఎదుగుదల సవ్యంగా ఉంటుంది. ఎముకలు బలంగా మారతాయి. దంతాలు కూడా దృఢంగా ఉంటాయి.కండరాలు ఆరోగ్యం:పిల్లలు, పెద్దలు ప్రతి రోజూ మజ్జిగ అన్నం తింటే కండరాలు కూడా బలంగా మారతాయి. కండరాలు బలంగా ఉంటే.. ఎలాంటి నొప్పులు రాకుండా ఉంటాయి.గుండె ఆరోగ్యం:మజ్జిగ అన్నం తినడం వల్ల గుండె కూడా ఆరోగ్యంగా పని చేస్తుంది. మజ్జిగలో ఉండే పొటాషియం.. రక్త పోటును నియంత్రించి, గుండె ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుంది. తల నొప్పి కూడా తగ్గుతుంది.శరీరానికి చల్లదనం ఇస్తుంది:మజ్జిగ అన్నం తినడం వల్ల శరీరానికి చల్లదనం కలుగుతుంది. ముఖ్యంగా ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు మజ్జిగ అన్నం తినడం చాలా మంచిది. ఇది బాడీ కూల్ చేయడంతో పాటు బాడీ డీహైడ్రేషన్‌కి గురి కాకుండా చేస్తుంది. పొట్ట ఆరోగ్యం:మజ్జిగ అన్నం తినడం వల్ల జీర్ణ క్రియ అనేది బాగా మెరుగు పడుతుంది. ఇందులో లాక్టిక్ యాసిడ్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణ క్రియను మెరుగు పరిచేందుకు కీలక పాత్ర పోషిస్తుంది. అలాగే పేగుల ఆరోగ్యాన్ని కూడా పెంచుతుంది. ఆహారం త్వరగా జీర్ణమయ్యేలా చేసి.. మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది.

## బాలింతల ఎముక్కలకి అంత బలం...

శాస్త్రవేత్తలకి ఇప్పటిదాకా ఇదో మిస్టరీ. కాన్పయ్యాక స్త్రీల ఎముకల్లోని క్యాల్షియమే పోషకాలు నిండిన తల్లిపాలగా మారుతుంది. మరి క్యాల్షియం అంతగా వినియోగమవుతున్నప్పుడు ఎముకలు గుల్ల బారాలి కదా...అలా జరగదు. అంతేకాదు, పాలిచ్చే తల్లుల్లో- మనుషుల్లో ఎముకల గట్టిదనానికి తోడ్పడే ఈస్ట్రోజన్ హార్మోన్ స్రావం కూడా తగ్గుతుంది. ఈ రెండు కారణాలవల్ల ఎముకలు బలహీనం కావాలి... కానీ వాటి సాంద్రత ఏదో కొంత తగ్గడం తప్ప తల్లులకి మరే సమస్యా ఉండదు.తగ్గిన సాంద్రత కూడా పాలివ్వడం ఆపేసిన ఆరేడు నెలల్లో సర్దుకుంటుంది. ఇదెలా సాధ్యమవుతోందన్న దానిపైన శాస్త్రవేత్తలు ఎప్పటి నుంచో పరిశోధనలు చేస్తూ వస్తున్నారు. తాజాగా యూనివర్సిటీ ఆఫ్ క్యాలిఫోర్నియాకి చెందిన పరిశోధకులు ఛేదించారు. బాలింతల్లో 'ఈస్ట్రోజన్ హార్మోను ఇక విడుదలకాదు!' అన్న విషయం మెదడుకి చేరగానే అది మరో ప్రత్యేక హార్మోన్‌ని విడుదల చేస్తోందట.దానికి 'సీసీఎన్3' అని పేరుపెట్టారు శాస్త్రవేత్తలు. దాంతో ఇప్పుడు- ఎముకల్ని గుల్లబార్చే ఆస్టియోపొరోసిస్ వంటి తీవ్ర వ్యాధులకి దీన్ని చికిత్సగా ఉపయోగించబోతున్నారట. ఈ హార్మోన్‌ను వేరుచేసి ఎముకలు విరిగిన ఎలుకలపైన ప్రయోగిస్తే... 240 శాతం సత్ఫలితాల నిచ్చిందట.



## మాజీ సర్పంచ్ వెద్ పటేల్ కు పరామర్శించిన ఎమ్మెల్యే కాంతారావు



మద్నూర్ / అక్టోబర్ 14 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ వెద్ పటేల్ కు జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు అయన ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. సోమవారం రోజున ఎమ్మెల్యే కాంతారావు మాజీ సర్పంచ్ ఇంటికి వెళ్లి అయన ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు. త్వరగా కొలకోవాలని సాధారణ స్థితిలో ఉండాలని వైద్యుల యొక్క సూచనలు పాటించి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. మాజీ సర్పంచ్ వెద్ పటేల్ కు ఎమ్మెల్యే కాంతారావు దసరా శుభాకాంక్షలు తెలుపుతూ జంబీ ఆకులను అందించి ఆరోగ్యంగా ఉండాలని ఆశీర్వదించడం జరిగింది. మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కాంతారావు కు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. ఎమ్మెల్యే తో పాటు సాయి పటేల్, హన్మాండ్లు స్వామి, రామ్ పటేల్, విట్టల్ గురూజీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మండల స్పెషల్ ఆఫీసర్ ఈడి కష్టాల సత్యనారాయణ



ఖమ్మం/ వైరా అక్టోబర్ 14 (అక్షరంన్యూస్)

వైరా మండల పరిధిలోని గన్నవరం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఖరీఫ్ 20 24 20 25 ను ప్రభుత్వం కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ కు కింటాకు 23 20 గ్రాఫ్ గ్రేడింగ్ క్వింటాలకు 200300 దొడ్డు రకం ఈ కొనుగోలు కేంద్రాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ గా అయినా ఈ డి కష్టాల సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని మరియు దానిని ఆరబెట్టుకొని మంచి గ్రేడ్ వచ్చే విధంగా చూసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాసరావు అగ్రికల్చర్ ఎంపీడీవో జోష్ణ ఐకెపి

శ్యామ్ కుమార్ ఒరే సొసైటీ డైరెక్టర్ మన్నం వెంకట కోటిరెడ్డి బండి వెంకట్ ఈశ్వర్లు కొంటాలపల్లి నాగేశ్వరావు కృష్ణ రంగిశెట్టి కృష్ణ ఏడుకొండలు ఐకెపి కొనుగోలు కమిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్..





ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 14 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో బతుకమ్మ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మహిళలతో కలిసి బతుకమ్మ ఆటలు ఆడారు. గ్రామ మాజీ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు బండి బాలశౌరి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం బొగ్గుల కృష్ణారెడ్డిని ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి మోహన్ రెడ్డి, సిలువేరు సైదులు స్వామి, గుర్రాల రామకృష్ణారెడ్డి, ఇనపనూరు రామాంజనేయులు, శీలం నారాయణరెడ్డి, శీలం అనిమి రెడ్డి, శీలం గోవర్ధన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఇనపనూరు జయరాజు, గుర్రాల అచ్చిరెడ్డి, లింగాల నారాయణ, ఎల్లంకి శ్రీను, మడుపల్లి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యం తో వ్యక్తి మృతి





వ ం ప ా బ ా బ ా బ ా ద్ జిల్లా/గంగారం/అక్టోబర్ 14 (అక్షరం న్యూస్) గంగారం మండలం లోని మామిడి గూడెం గ్రామానికి చెందిన జనగం మధు వయస్సు 25 అనారోగ్యం తో హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం సాయంత్రం 5 గంటలసమయలో మృతి చెందారు దింతో వారి కుటుంబలో విషాదచేయాల అలుముకున్నాయి

## ఉద్యోగంలో కొలువుదీరిన వ్యక్తులకు సన్మానం



శంకరపట్నం/కరీంనగర్/అక్టోబర్ 14(అక్షరం న్యూస్)

శంకరపట్నం మండలం గద్దపాకలో యమునూరి ప్రవీణ్ గురుకులం లో హిందీ టీచర్ గా,పులికోట విక్రమార్క సెంట్రల్ గవర్నమెంట్ లో పోస్ట్మాన్ ఉద్యోగం సాధించారు. గ్రామంలో ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగం సాధించడంతో యూత్ సభ్యులు గ్రామ ప్రజలు మాజీ వైస్ ఎంపీపీ పులికోట రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మాజీ వైస్ ఎంపీపీ రమేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో గొప్ప స్థాయికి ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో శనిగరపు యువరాజ్,శనిగరపు నవీన్ సోమిడి శివశంకర్,కనుకుంట్ల అశోక్ సోముడి రాజు యమునూరు సాయి,పులికోట విద్యానందం,రాచర్ల నరేష్,దేవునురి నరేష్,శనిగరపు అంజి లు పాల్గొన్నారు

## శంకరపట్నంలో రెచ్చిపోతున్న దొంగలు



శంకరపట్నం/కరీంనగర్/అక్టోబర్ 14(అక్షరం న్యూస్)

శంకరపట్నం మండలం అర్కకండ్ల లో నేదురు భూమయ్య, చిలువేరి చంద్రయ్య ల ,కరెంటు మోటార్ల లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని కేశవపట్నం పోలీస్ స్టేషన్లో లో భూమయ్య ఫిర్యాదు చేశారు. భూమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొత్తపెల్లి రవి తెలిపారు. గత మూడు నెలలుగా మండలంలో దొంగలు రెచ్చిపోతున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.

## పశువులలో గాలికుంటు నివారణే లక్ష్యం



-మండల పశువైద్యాధికారి డాక్టర్ మాధవరావు.

శంకరపట్నం/కరీంనగర్/అక్టోబర్ 14(అక్షరం న్యూస్)

శంకరపట్నం మండల పరిధిలోని పశు వైద్యశాలలో ఈనెల 15వ తేదీ నుండి నవంబర్ 14వ తేదీ వరకు గాలి కుంటూ వ్యాధి నిరోధక టీకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ మాధవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15,16 వ తేదీలలో మొలంగూర్, 17న కొత్తగట్టు,18న గొల్లపల్లి,19న ఆముదాలపల్లి,21,22 న చింతలపల్లి, ఎరడపల్లి, 23 రాజాపూర్,ఆర?ండ్ల,24న ముత్తారం,25 న కన్నాపూర్,తాడికల్,26 న చింతగుట్ట, 28 న ధర్మారం, కరీంపేట,29 న గద్దపాక, అంబాలపూర్, నవంబర్ 1న కల్వల,వంకాయగూడెం, నవంబర్ 2 న మేట్పల్లి, నవంబర్ 4న కేశవపట్నం,నవంబర్ 5 మక్త, ఇప్పలపల్లి, నవంబర్ 6 కాచాపూర్, నవంబర్ 7,8న లింగాపూర్, నవంబర్ 9 నుండి 14 వరకు మిగిలిపోయిన జంతువులకు ఉచితంగా టీకాలు వేయనున్నట్లు తెలిపారు. ఈ చదవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గాజులనందన్ స్మారక టోర్నమెంట్ విజేత చోటు



శంకరపట్నం/కరీంనగర్/అక్టోబర్ 14(అక్షరం న్యూస్ )

శంకరపట్నం మండలం కేశవపట్నం జడ్పీహెచ్ఎస్ లో ఈనెల రెండవ తేదీన గాజుల నందన్ జిల్లా స్థాయి స్మారక టోర్నమెంట్ పోటీలను తల్లిదండ్రులు గాజుల రమాదేవి-శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమైనవి. క్రికెట్ టోర్నమెంటు లో స్థానిక వ్యాపారవేత్తలు,స్థానిక ప్రజా ప్రతినిధులు క్రీడాకారులకు స్పాన్సర్ గా దుస్తులను పంపిణీ చేశారు.స్మారక టోర్నమెంట్ మంగళవారం ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గెలుపొందిన కేశవపట్నం చోటు 11 జట్టు కు రూ.20016, ద్వితీయ బహుమతి నుస్తాలపూర్ జట్టుకు రూ.10016,తృతీయ బహుమతి అన్నారం జట్టుకు రూ.5016 ఎమ్మెల్యే చేతుల మీదుగా క్రీడాకారులకు అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గెలుపొందిన జట్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, యువకులు అన్ని రంగాలలో ఉత్సాహంగా పాల్గొని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని యువకులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, స్థానిక వ్యాపారవేత్తలు, సీనియర్ క్రీడాకారులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అకౌంటెంట్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సీనియర్ సివిల్ జడ్జి గొల్లపూడి భానుమతి



భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ అక్టోబర్.14/ అక్షరం లీగల్ న్యూస్: కోర్టు ప్రాంగణంలో ప్రిన్సిపల్ జిల్లా కోర్టు అకౌంటెంట్ కార్యాలయ భవన నిర్మాణం కొరకు సోమవారం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గొల్లపూడి భానుమతి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, న్యాయవాదులు అనుబ్రోలు రాంప్రసాదరావు, జనపరెడ్డి గోపికృష్ణ, పిసరమల్లి నాగేశ్వరరావు, యాసా యుగంధర్ నాయుడు, జి. మహేశ్వరరావు, ఉప్పుశెట్టి సునీల్, సీనియర్ సివిల్ కోర్ట్ సూపరింటెండెంట్ రామకృష్ణ, న్యాయా శాఖ ఉద్యోగ సంఘం అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, సెక్రటరీ దికొండ రవికుమార్, నిమ్మల మల్లికార్జున రావు, లగడపాటి సురేష్, న్యాయశాఖ సిబ్బంది, ఈ కోర్టు సిస్టమ్ ఆఫీసర్ డి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే..



- సన్న రకం వరి సాగుపై మక్కువ చూపాలి..

కరీంనగర్, తిమ్మాపూర్ అక్టోబర్ 14 (అక్షరం న్యూస్ )

తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో ఐకేపి తో పాటు హాకా సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మకుండా నేరుగా కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని అమ్ముకోవాలని ,రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యతగా, ఎలాంటి తాలు లేకుండా పట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు.రైతులకు ఏ గ్రేడ్ రకానికి 2320,బి గ్రేడ్ రకానికి 2300 మద్దతు ధర ప్రభుత్వం అందిస్తుందని, సన్న రకం వరి ధాన్యానికి మార్కెట్లో డిమాండ్ ఉందని, సన్న రకం బియ్యాన్ని వాడేందుకు ప్రజలు ఇష్టపడుతున్నందున రైతులు కూడా సన్న రకం వరి సాగుపై దృష్టి సారించాలని కోరారు.సన్న రకం వరి సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, అందులో భాగంగానే సాగు చేసే రైతులకు 500 బోనస్ ఇస్తోందని గుర్తు చేశారు. రైతులు పండించిన వరి ధాన్యం అమ్మకాల కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకే రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. తీసుకువచ్చిన ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు చేయాలని ఐకేపి,హకా సెంటర్ నిర్వాహకులకు సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రలలో ఎలాంటి అవకతవకలు జరుగకుండా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు కొనుగోలు చేసిన ధాన్యానికి ఓపీఎంఎస్ చేసి డబ్బులు వచ్చే విధంగా చూడాలన్నారు.త్వరలో మానకొండూర్ నియోజకవర్గంలో మోడల్ ఐకేపి సెంటర్ ఏర్పాటు చేసి డ్రైయింగ్ మిషిన్ పెట్టి రైతులకు మేలు జరిగేలా చూస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్,ఎంపీడీఓ విజయ్ కుమార్,డిఆర్డిఓ శ్రీధర్, డిఎస్ఓ నర్సింగరావు, డిఎం సివిల్ సప్లై రజనీకాంత్, హకా డిఎం క్రిష్ణయ్య, ఐకేపి సిఎ శ్రీధర్, హకా పీపీసీ ఇంచార్జ్ బొంగాని మంజుల- బొంగాని రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోరపల్లి రమణా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తమ్మవేణి రాములు, బోయిని దివాకర్, రేణికుంట గ్రామశాఖ అధ్యక్షుడు ఎలుక రాజు, తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, బోయిని కృష్ణ బాబు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## అక్టోబర్ 19 లోపు వైద్య కళాశాలలో ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలి...

**వైద్య కళాశాల ప్రిన్సిపల్ ఎస్. రాజేశ్వర్ రావు**

ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 14( అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్, ఇతర పోస్టులకు తాత్కాలిక ప్రాతిపదికన పనిచేయుటకు అర్హత గలవారు అక్టోబర్ 19 లోపు దరఖాస్తు చేసుకోవాలని వైద్య కళాశాల ప్రిన్సిపల్ రాజేశ్వర్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5 అసిస్టెంట్ ప్రొఫెసర్ లు (రేడియో డయాగ్నొసిస్, ఫార్మకాలజి, కమ్యూనిటీ మెడిసిన్, ఎమర్జెన్సీ మెడిసిన్, రెస్పిరేటరీ మెడిసిన్), ఐసియూ సేవలు అందించగల 5 సిఏఎస్ స్పెషలిస్ట్ (అనెస్థిషియా, 2 జనరల్ మెడిసిన్, 2 పల్మనరీ మెడిసిన్) పోస్టులను కాంట్రాక్టు పద్ధతిలో భర్తీ చేయుటకు నిర్ణయించామని అన్నారు.

అర్హులైన అభ్యర్థులు అక్టోబర్ 15 నుంచి అక్టోబర్ 19 సాయంత్రం 5 గంటల లోపు ఆన్ లైన్/ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, అక్టోబర్ 21న ఇంటర్వ్యూ ద్వారా పోస్టులలో నియమించడం జరుగుతుందని, విద్యార్హతలు, నియమ నిబంధనలు ఖమ్మం జిల్లా వెబ్ సైట్ %ట్ట్రజూం://నెష్ట్రుఎఝవ్.వశ్రీఖఅస్త్రుఅఖ.స్త్రశీజ.ఱఅ% లేదా ప్రభుత్వ వైద్య కళాశాల వెబ్సైట్ %ట్ట్రజూం://స్త్రఎఉనెష్ట్రుఎఝఎ.శీతీస్త్ర% నందు సంప్రదించాలని ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పకడ్బందీగా ఓటర్ జాబితా రూపకల్పన ....

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ
5 నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు -పాలేరులో 2, సత్తుపల్లిలో 3
ఓటర్ జాబితా సవరణ (ఎస్.ఎస్.ఆర్. -2025), నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షించిన అదనపు కలెక్టర్..

ఖమ్మం /తల్లాడ అక్టోబర్ 14 (అక్షరంన్యూస్)

ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించే దిశగా ఓటరు జాబితా సవరణ-2025 ప్రక్రియను చేపట్టడం జరిగిందని, ఎలక్టోరల్ రోల్/ఎపిక్ లో వ్యత్యాసాల తొలగింపు, చేర్పులు, మార్పులతో పాటు, జాబితాలో ఓటర్ ల ఫోటోలు స్పష్టంగా ఉండే విధంగా, బోగస్ కార్డుల ఏరివేత, మృతుల పేర్లు తొలగించి పకడ్బందీగా తుది జాబితా రూపొందించుటకు సహకరించాలని అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అన్నారు.సోమవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఎస్.ఎస్.ఆర్. -2025, పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ, ఎలక్టోరల్ రోల్/ఎపిక్ లో వ్యత్యాసాల తొలగింపుపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజలి మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ తర్వాత జిల్లాలో మొత్తం 5 నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఖమ్మం జిల్లాలో మొత్తం 5 అసెంబ్లీ నియోజక వర్గాలు, ఖమ్మం, పాలేరు, సత్తుపల్లి, మధిర, వైరా ఉన్నాయని తెలిపారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం 1500 కంటే ఎక్కువ ఓటర్లు ఉంటే నూతన పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉంటుందని అన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ తర్వాత ఖమ్మం, మధిర, వైరా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఎటువంటి మార్పులు లేవని, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రెండు, సత్తుపల్లి అసెంబ్లీ నియోజక వర్గంలో 3 పోలింగ్ కేంద్రాలను నూతనంగా ఏర్పాటు చేశామని, అట్టి వివరాలను రాజకీయ పార్టీలకు తెలియజేసామని అన్నారు. పకడ్బందీగా ఓటర్ జాబితా రూపకల్పనపై రాజకీయ పార్టీల ప్రతినిధులు దృష్టి సారించాలని, అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని, దీనిపై అభ్యంతరాలను, ఓటర్ నమోదు దరఖాస్తులను నవంబర్ 28 వరకు స్వీకరిస్తామని, డిసెంబర్ 24 వరకు అభ్యంతరాలను పరిష్కరించి, 2025 జనవరి 6న తుది ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఓటర్ నమోదు, చేర్పులు, మార్పులపై ప్రజలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించేందుకు నవంబర్ 9, 10వ తేదీలలో ప్రత్యేక క్యాంపెయిన్ జరుగుతుందని,




ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ స్థాయి అధికారి ఓటర్ జాబితాతో అందుబాటులో ఉంటారని, ప్రతి ఒక్కరు తమ ఓటును చెక్ చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి శ్రీనివాస్, భాజాపా పార్టీ ప్రతినిధి వి.రాజేష్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్, భారాస పార్టీ ప్రతినిధులు కే. ఫ్రాన్సీస్, సి.పి.ఐ(ఎం) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, కలెక్టరేట్ ఎలెక్షన్ విభాగ డి.టి. అన్సారి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు....

**.రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార,**

**చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**పెండింగ్ అంగన్వాడీ భవనాలను పూర్తి చేయాలిలి**

**రఘునాథపాలెం మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల..**



ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 14 (అక్షరంన్యూస్)

గ్రామాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు రఘునాథపాలెం మండలంలో పలు గ్రామాలలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

రఘునాథపాలెం మండలంలో మంత్రి పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులు అంచనా విలువ రూ. 17.50 లక్షలతో రజబ్ అలీ నగర్ లో చేపట్టిన అంతర్గత (6) సి.సి. రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు, రూ. 30 లక్షలతో ఎన్.వి. బంజరలో చేపట్టిన (7) సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, రూ. 87 లక్షలతో పంగిడిలో చేపట్టిన (22) సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా లిమంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,లి డ్రైన్, రోడ్డు నిర్మాణ సమయంలో లెవల్స్ సరిగ్గా మెయింటైన్ చేయాలని లేని పక్షంలో మరిన్ని ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంటుందని మంత్రి అధికారులకు సూచించారు. గుడిసెలు, రేకుల షెడ్ల లలో ఉంటున్న వారి వివరాలు అందజేస్తే వారికి అర్హత మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.

రఘునాథ పాలెం మండలంలో పోడు పట్టాలు జారీ చేసిన గిరిజన రైతులు వారి పొలాల్లో వేసుకున్న బోర్లకు విద్యుత్తు కనెక్షన్ అందజేసేందుకు అవసరమైన అనుమతులు వెంటనే జారీ చేయాలని మంత్రి గిరిజన శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. సర్వే జరిగి మిగిలి ఉన్న పోడు భూముల పంపిణీకి చర్యలు తీసుకోవాలని మంత్రి గిరిజన అభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో చరవాణిలో ఆదేశించారు.



ఘునాథపాలెం మండలంలో పెండింగ్ లో ఉన్న అంగన్వాడీ భవనాల నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని, అవసరమైన నిధులను ప్రత్యేకంగా అందజేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. 2 లక్షలకు పైగా ఉన్న రుణాలకు ప్రభుత్వం షెడ్యూల్ ప్రకటిస్తుందని, దాని ప్రకారం లబ్ధిదారులు 2 లక్షల పైన ఉన్న రుణాలు చెల్లిస్తే ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ సొమ్ము విడుదల చేస్తుందని అన్నారు.ఎన్.వి. బంజార గ్రామంలో ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలు ఉన్న పొలాల్లో వేసిన బోర్లకు విద్యుత్ కనెక్షన్లు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామంలో అవసరమైన అదనపు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని మంత్రి విద్యుత్ శాఖ ఇంజనీర్లను ఆదేశించారు.

ఓఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, పంచాయతీ రాజ్ డి.ఈ. యు.మహేష్ బాబు, ఏ.ఈ.- జే. చిరంజీవి,ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మధుకాన్ షుగర్స్ లో ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ నిర్వహణ..



ఎండీ నామ కృష్ణయ్య స్వామి ఆధ్వర్యంలో జరిగిన పూజ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ ఎంపీ నామ

ఖమ్మం/ తల్లాడ అక్టోబర్ 14 (అక్షరంన్యూస్)

నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం గ్రామంలోని మధుకాన్ షుగర్స్ %ఽ% పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌లో సోమవారం సాయంత్రం అయ్యప్ప మహాపడి పూజ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, నామ సోదరులు నామ రామారావు, నామ శీతయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం మధుకాన్ షుగర్స్ ఎండీ నామ కృష్ణయ్య స్వామి నేతృత్వంలో, పాక తిల్లాం నారాయణ నంబూద్రి గురుస్వామి ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య గణపతి, సుబ్రహ్మణ్యం, అయ్యప్పస్వామికి పుష్పాలంకరణ పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద మండపాలు... పుష్పాల అలంకరణ, విద్యుత్ కాంతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వామి వారి పడిపూజకు హాజరైన గాయకుడు జి. శ్రీనివాస్ కుమార్ (డప్పు శ్రీను గురు స్వామి) ఆలపించిన అయ్యప్ప స్వామి పాటలు భక్తులందరినీ ఆకట్టుకున్నాయి. "స్వామియే శరణం అయ్యప్ప", "శరణం శరణం అయ్యప్ప" అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో రాజేశ్వరపురం మార్మోగింది. ఈ మహాపడి పూజ మహోత్సవానికి పెద్దఎత్తున అయ్యప్ప భక్తులు, స్వాములు హాజరై అయ్యప్ప నామస్మరణ, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. అనంతరం స్వామి వారికి ప్రసాదం పంపిణీ చేసి పూజా కార్యక్రమాలను ముగించారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ అయ్యప్పస్వామి దీక్ష ఎంతో పవిత్రమైనదని... భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించే స్వాములకు దైవానుగ్రహం ఎప్పుడూ ఉంటుందన్నారు. అయ్యప్ప స్వామి పూజలు భక్తులను ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దుతాయని, ఈ పూజలో పాల్గొన్న ప్రతీ ఒక్కరూ శాంతి, ఆనందం పొందారని తెలిపారు. నామ కృష్ణయ్య స్వామి అయ్యప్ప స్వామి వారి పాద సేవలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో చెరకు రైతులు,ఫ్యాక్టరీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అక్రమార్కులకు వరంగా దసరా సెలవులు

**- అధికారుల కళ్లు గప్పి కబ్జాలకు పాల్పడుతున్న వైనం**

**- చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు**



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 14/ అక్షరం న్యూస్ : అక్రమార్కులకు సెలవులు వరంగా మారాయి. అధికారుల కళ్లు గప్పడానికి సరైన సమయం పండుగ సెలవులు కావడంతో అక్రమాలకు అక్రమార్కులు తెర లేపారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఒకటవ వార్డు గంధంగూడ సర్వే నెంబర్ లు 15/3, 62 లలో అక్రమార్కులు అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారు. దసరాను పురస్కరించుకొని ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో కబ్జాదారులకు రెక్కలొచ్చాయి. తిరిగి కబ్జాలు చేపట్టడం వంటి పనులు చేస్తున్నారు. అధికారులు లేని సమయాన్ని అదునుగా చూసుకొని అక్రమాలకు పాల్పడుతున్నట్లు స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని సదరు కబ్జాదారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్‌రెడ్డిలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ నాయకులు





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 14/ అక్షరం న్యూస్ : మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ బీఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డిలను బీఆర్ ఎస్ పార్టీ యువజన అధ్యక్షులు రఘు యాదవ్, రాముయాదవ్, అరుణ్, రాజేష్ యాదవ్, మైసిరెడ్డి, సురేష్ ముదిరాజ్, శ్రీకాంత్ యాదవ్, శ్రీకాంత్, భాస్కర్, ప్రవీణ్‌లు, మల్లేష్, లడ్డు, మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు వారు దసరా ఉత్సవాలను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపిన పెండ్యాల సాయిమాలిక్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 14/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ కు శ్రీనివాస సేవా సమితి చైర్మెన్ పెండ్యాల సాయి మాలిక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి దసరా ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపారు.

## మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని కేపీఆర్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / అక్టోబర్ 14/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని కేపిఆర్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆల్ కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షులు అవినాష్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కే పి ఆర్ కాలనీ ప్రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి జి సింహరాజరెడ్డి, గణేష్ రెడ్డి, లక్ష్మీనారాయణలు కోరారు. ఈ మేరకు కమిషనర్‌ను కలిసి సమస్యలను వివరించారు. స్థానికంగా పార్కును వెంటనే అభివృద్ధి చేసి అందుబాటులోకి తేవాలన్నారు. కమ్యూనిటీ యాడ్ గురించి, రోడ్ల మరమ్మత్తుల సమస్యలను పరిష్కరించాలని, స్పీడ్ బ్రేకర్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని కోరామన్నారు. అంతే కాకుండా రోడ్ నెంబర్ 16 లో మణికొండ గార్డెన్ నుంచి వర్షం పడినప్పుడు నీరంతా రోడ్ నెంబర్ 16 కి రావడం జరుగుతుందని, దీంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు కమిషనర్‌కు వివరించారు. ఈ మేరకు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని కమిషనర్ తెలిపినట్లు వారు వివరించారు.

# పదేళ్లపాటు జైలులో నరకం



- **తల్లి అంత్యక్రిలయకు కూడా అనుమతి నిరాకరణ**
- **విషాదంగా ముగిసిన సాయిబాబా జీవితం**

కాకినాడ,అక్టోబరు 14(అక్షరంన్యూస్)

అర్బన్ నక్సలైట్ పేరుతో పలువురు మేధావులు జైళ్లలో మగ్గుతున్నారు. అలా మగ్గుతున్న వారిలో ప్రొఫెసర్ సాయిబాబా కాలం చెందారు. వరవరవరావు కూడా సుదీర్ఘకాలం జైలులో మగ్గారు. దాదాపు పదేళ్ల కారాగారం అనుభవిం చారు. దాంతీ తీవ్ర అనారోగ్యం బారిన పడ్డారు. తొంభై శాతం అంగవైకల్యం.. మానవ హక్కుల ఉద్యమంలో మమేకం.. పదేళ్ల కారాగార వాసం.. కన్నతల్లి చివరి చూపులకు నోచుకోలేని దైన్యం.. రెండుసార్లు నిరూపితమైన నిర్దోషిత్వం.. ఇదీ శనివారం కన్ను మూసిన ప్రొఫెసర్ గోకరకొండ నాగ(జీఎన్) సాయిబాబా(57) నేపథ్యం. సాయిబాబా, మరో ఐదుగురిపై మోపిన అభియోగాలకు చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం(ఉపా) వర్తించదని ముంబయి హైకోర్టు తుదితీర్పు ఇచ్చేలోపు ఆయన పదేళ్లపాటు కారాగారం అనుభవించాల్సి వచ్చింది. శనివారం కన్నుమూసిన ప్రొఫెసర్ గోకరకొండ నాగ(జీఎన్) సాయిబాబా(57) నేపథ్యం. సాయిబాబా, మరో ఐదుగురిపై మోపిన అభియోగాలకు చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం(ఉపా) వర్తించదని ముంబయి హైకోర్టు తుది తీర్పు ఇచ్చేలోపు ఆయన పదేళ్లపాటు కారాగారం అనుభవించాల్సి వచ్చింది. ఏపీలోని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అమలాపురం మండలం నల్లమిల్లిలో రైతు కుటుంబంలో సాయిబాబా 1967లో జన్మించారు. తల్లిదండ్రులు గోకరకొండ సత్యనారాయణమూర్తి, సూర్యావతి. ఐదేళ్ల వయసులో సాయిబాబా కు పోలియో సోకి రెండు కాళ్లు పూర్తిగా దెబ్బతిన్నా.. చదువులో వెనుకబడలేదు. అమలాపురంలో డిగ్రీ, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ఎం.ఎ. ఇంగ్లిష్ చదివారు. హైదరాబాద్‌లోని ఆంగ్ల, విదేశీ భాషల విశ్వవిద్యాలయం(నాటి సీఫెల్)లో ఎం.ఫిల్. చేశారు. 2003లో దిల్లీ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల రామ్‌లాల్ ఆనంద్ కళాశాలలో ఆంగ్లభాష సహాయ ఆచార్యుడిగా బాధ్యతలు చేపట్టారు. 2013లో దిల్లీ విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా పొందారు. 1992లో హైదరాబాద్‌లో ఉన్నప్పుడు ఆల్ ఇండియా పీపుల్స్ రెసిస్టెన్స్ ఫోరమ్‌లో ఆయన సభ్యులుగా చేరారు. అప్పటి నుంచి మానవ హక్కుల ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. కాగా, ఉపా కేసు నేపథ్యంలో సాయిబాబాను దిల్లీ విశ్వవిద్యాలయం 2021లో ఉద్యోగం నుంచి తొలగించింది. మావోయిస్టు పార్టీకి చెందినవారితో కలిసి రివల్యూషనరీ డెమొక్రటిక్ ఫ్రంట్(ఆర్‌డీఎఫ్) తరపున సమావేశం ఏర్పాటు చేశారన్న ఆరోపణలపై 2014 మే నెలలో సాయిబాబాను మహారాష్ట్ర పోలీసులు అరెస్టు చేశారు. ఆయనతో పాటు జేఎన్‌యూ విద్యార్థి హేమ్ కేశవాదత్త మిశ్ర, ఉత్తరాఖండ్‌కు చెందిన పాత్రికేయుడు ప్రశాంత్ రాహి, మహేష్ కరిమన్ టిర్కీ, నారాయణ్ సాంగ్లీకర్, విజయ్ టిర్కీలనూ జైలుపాలు చేశారు. కరడు కట్టిన నేరగాళ్లను జైళ్లలోని అండా సెల్‌లో ఉంచుతారు. ఎవరినీ కలవనీయకుండా అలా చేస్తారు. వీల్‌ఛైర్‌కే పరిమితమై.. ఇతరుల సాయం లేకుండా దైనందిన కార్యకలాపాలూ నిర్వహించుకోలేని సాయిబాబాను కరోనా సమయంలో అలాంటి అండా సెల్‌లో ఉంచారు. దీంతో ఆయన నరకం అనుభవించారు. తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఎడమవైపు శరీరమంతా చచ్చుబడిపోయినా చికిత్స చేయించలేదని, నొప్పి నివారణ మాత్రలతో సరిపెట్టారని ఆయన ఆరోపించారు. అంగవైకల్యం, కరోనా ఆంక్షలను దృష్టిలో ఉంచుకొని ఆయనకు బెయిల్ ఇవ్వాలంటూ కుటుంబ సభ్యులతోపాటు పలు పౌరహక్కుల సంఘాలు ప్రభుత్వానికి లేఖలు రాసినా ఫలితం లేకపోయింది. వైకల్యం, ఇతర సమస్యల కారణంగా సాయిబాబా ఆరోగ్యం క్షీణిస్తుండటంతో 2015 జూన్‌లో ముంబయి హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. అదే ఏడాది డిసెంబరులో బెయిల్ రద్దు కావడంతో మళ్లీ జైలుకు వెళ్లాల్సి వచ్చింది. 2016 ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు మరోమారు బెయిల్ మంజూరు చేసింది. కానీ, 2017 మార్చిలో ఉపా చట్టం కింద సాయిబాబాను దోషిగా ప్రకటించి.. జీవితఖైదు విధిస్తూ మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా సెషన్స్ కోర్టు తీర్పు చెప్పింది. దాంతో సాయిబాబాతోపాటు ఇతర నిందితులను నాగ్‌పుర్ కేంద్ర కారాగారానికి తరలించారు.

గడ్చిరోలి కోర్టు తీర్పుపై విచారణ జరిపిన ముంబయి హైకోర్టు.. 2022 అక్టోబరు 14న ఆయనను నిర్దోషిగా ప్రకటించింది. ఈ తీర్పును మర్నాడే సుప్రీంకోర్టు నిలిపివేసింది. పునర్విచారణ జరపాలని హైకోర్టును ఆదేశించింది. మళ్లీ విచారణ జరిపిన ముంబయి హైకోర్టు.. 2024 మార్చి 5న సాయిబాబా తదితరులను నిర్దోషులుగా ప్రకటించింది. కేసులో సమర్పించిన సాక్ష్యాలు నమ్మశక్యంగా లేవని పేర్కొంది. 2014 నుంచి 3,588 రోజులపాటు జైలులోనే ఉన్న ప్రొఫెసర్ సాయిబాబా అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొన్నారు. నరాలు దెబ్బతినడం, కాలేయ సమస్యలు, బీపీ తదితర సమస్యలు చుట్టుముట్టాయి. వీటితోపాటు హృద్రోగ సమస్యలు కూడా ఉన్నట్టు కుటుంబసభ్యులు తెలిపారు. ప్రొఫెసర్ సాయిబాబాతోపాటు విప్లవ రచయితర సంఘం (విరసం) నేత వరవరరావు ఆరోగ్యం దెబ్బతినడంతో వారి బంధువులు, అభిమానుల నుంచి తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. ఆ తర్వాత 2022 అక్టోబర్‌లో బాంబే హైకోర్టులోని నాగ్‌పూర్ బెంచ్ సాయిబాబాను నిర్దోషిగా ప్రకటించింది. ఈ తీర్పుపై మహారాష్ట్ర ప్రభుత్వం అప్పీల్‌కు వెళ్లడంతో సాయిబాబా విడుదలపై సుప్రీంకోర్టు 2022 అక్టోబర్‌లో స్టే ఇచ్చింది. ఆ కేసులో మహారాష్ట్ర సర్కారు వాదనను తిరిగి వినాలని బాంబే హైకోర్టుకే రిఫర్ చేసింది. దీంతో ఈ ఏడాది మార్చి 5న బాంబే హైకోర్టు ఆయనను మరోసారి నిర్దోషిగా ప్రకటిస్తూ తీర్పు వెలువరించింది.మార్చి 7న నాగ్‌పూర్ కేంద్ర కారాగారం నుంచి ఆయన విడుదలయ్యార. కోర్టు తీర్పు నేపథ్యంలో సాయిబాబా .. హైదరాబాద్‌లో భార్య వసంత, కుమార్తె మంజీరాతో కలిసి నివాసం ఉంటున్నారు. జైల్లో ఉండగానే 'నేను చావును నిరాకరిస్తున్నాను', 'వై డు యూ ఫియర్ మై వే సోమచ్' పేరుతో కవితలు, లేఖలతో సాయిబాబా సంకలనం రచించారు. వైకల్యం ఉన్న తనను ఎంతో జాగ్రత్తగా పెంచిన తల్లికి అనారోగ్యంగా ఉందని, ఆమెను చూసేందుకు వెళ్లడానికి పెరోల్ ఇవ్వాలని వేడుకున్నా ఎవరూ పట్టించు కోలేదని, చివరికి కన్నతల్లి చనిపోయిన తర్వాత చివరి చూపులకు, కర్మకాండలకు హాజరయ్యేందుకూ అనుమతి లభించలేదని జైలు నుంచి విడుదలైన తర్వాత ఓ సందర్భంలో ఆయన వాపోయారు.

## పట్టుకుని వెళ్ళి కాల్చి చంపారు

**ఛత్తీస్‌గడ్ ఎన్‌కౌంటర్‌పై మావోల లేఖ విడుదల**

ఖమ్మం,అక్టోబరు 14((అక్షరంన్యూస్)

ఛత్తీస్‌గడ్ ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ లేఖ విడుదల చేసింది. దంతెవాడ నారాయణపూర్ ఎన్ కౌంటర్‌లో 31 మంది మావోయిస్ట్‌లు అమరులయ్యారని.. గోవాడి, బొండోస్, తుల్తులి అటవీ ప్రాంతంలో ఎన్ కౌంటర్ జరిగిందని, కార్పొరేట్ మైనింగ్ కంపెనీల కోసం పోలీసులు ఆపరేషన్ కగార్ నిర్వహించారని పేర్కొంది. అక్టోబర్ 4వ లేదీ ఉదయం 11.30 నుంచి రాత్రి 9 గంటల వరకు 11 సార్లు భద్రతా బలగాలు కాల్పులు జరిపారని.. ఎదురు కాల్పులు ల్లో 14 మంది మావోయిస్ట్‌లు అమరులు అయ్యారని, మరుసటి రోజు ఉదయం అక్టోబర్ 5న కాల్పుల్లో గాయపడ్డ 17 మందిని పట్టుకుని హత్య చేశారని పేర్కొంది. తూర్పు బస్తర్ డివిజన్ కమిటీని అంతం చేయడానికి ఫాసిస్ట్ పద్ధతిలో ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడింది. అమరవీరుల ఆశయాలను స్మరించుకుంటూ విప్లవోద్యమం ముందుకు తీసుకు వెళతామని స్పష్టం చేసింది. తూర్పు బస్తర్ డీవిజన్ కమిటీ పేరుతో మావోయిస్ట్ పార్టీ లేఖ విడుదల చేసింది. కాగా అబూజ్‌మడ్ అడవుల్లో శుక్రవారం అంటే అక్టోబర్ 4 జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతదేహాలను పోలీసులు శనివారం దంతెవాడ జిల్లా కేంద్రానికి తరలించారు. అక్కడ బస్తార్ ఐజీ పి. సుందర్‌రాజన్ ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. మృతి చెందిన మావోయిస్టులో 13 మంది మహిళలు ఉన్నారని వెల్లడించారు. మృతులంతా ఇంద్రావతి ఏరియా కమిటీ పీఎల్‌జీఏ 6 బెటాలియన్ సభ్యులని తెలిపారు. మృతుల్లో ఇప్పటివరకు 15 మందిని పోలీసులు గుర్తించారు. వీరిపై రూ.1.30 కోట్లు రివార్డు ఉందని ఐజీ తెలిపారు. ఇంకా 16మంది మావోయిస్టులను గుర్తించాల్సి ఉందన్నారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశంలో మావోయిస్టులకు చెందిన 30 తుపాకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అబూజ్‌మడ్ అడవుల్లో సుమారు 50 నుంచి 70 మంది మావోయిస్టులు సమావేశమైనట్లు సమాచారం రావడంతో ఎస్టీఎఫ్, బీఎస్ఎఫ్, బీఆర్‌జీ బలగాలు అడవుల్లో గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నేందూరు, తూలితూలి అడవుల్లోకి జవాన్లు చేరుకోగానే మావోయిస్టులు కాల్పులు ప్రారంభించారని, ప్రతిగా బలగాలు ఎదురు కాల్పులు నిర్వహించినట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కాల్పులు జరిగాయన్నారు. క్రమంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31మంది మావోయిస్టులు మృతి చెందినట్లు తెలిపారు. ఎన్‌కౌంటర్ ప్రాంతంలో ఒక ఐఎంజీ మిషన్‌గన్, 4 ఏకే 47గన్స్, ఇతర తుపాకులు, బులెట్లు, బీజీయల్స్, పేలుడు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు ఐజీ తెలిపారు. దండకారణ్య కమిటీ సభ్యురాలు నీతి అలియాస్ ఉర్మిళపై రూ.21లక్షల రివార్డు ఉందని ఐజీ తెలిపారు. ఇప్పటికి గుర్తించిన వారిలో తెలంగాణ రాష్ట్రాని చెందిన వారు ఎవరూ లేరని, మిగతా వారి గుర్తించి వారి కుటుంబ సభ్యులకు మృతదేహాలను అప్పగిస్తామని వెల్లడించారు.

## బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం

**ఎపిలో పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు**

**వర్షాలతో నెల్లూరు అతలాకుతలం**

విజయవాడ,అక్టోబరు 14 (అక్షరంన్యూస్)

బంగాళాఖాతంలో అల్పపీడనంతో ఏపీలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఉమ్మడి చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, విశాఖ జిల్లాలో తెల్లవారుజాము నుంచి వర్షం పడుతోంది. కొన్ని చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. తిరుమలలో కురుస్తున్న భారీ వర్షంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. నెల్లూరు జిల్లాలోని ఇందుకూరిపేట, కోవూరు, కొడవలూరు మండలాల్లో ఎడతెరిపిలేకుండా భారీగా కురుస్తోంది. నెల్లూరు జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ ఆనంద్ తెలిపారు. ఇబ్బందికర పరిస్థితులు తలెత్తితే 0861-2331261, 7995576699, 1077 నంబర్లకు కాల్ చేయాలని ప్రజలకు సూచించారు. డివిజన్, మండల కేంద్రాల్లోనూ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయాలని.. రెవెన్యూ, నీటిపారుదల అధికారులు పెన్నా నది గట్లు పరిశీలించాలని ఆదేశించారు. సముద్ర తీర ప్రాంత ప్రజలను ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. మత్స్యకారులు చేపలవేటకు వెళ్లొద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు నేడు సెలవు ప్రకటించారు. ప్రకాశం జిల్లా ఒంగోలు, మద్దిపాడు, గిద్దలూరు, కొమరోలులో ఎడతెరిపిలేని వర్షం కురుస్తోంది. తెల్లవారుజాము నుంచి కురుస్తున్న భారీ వర్షంతో ఒంగోలులోని రోడ్లన్నీ జలమయమయ్యాయి. బాపట్ల, చీరాల, వేటపాలెం, చినగంజాం, కారంచేడు, పర్చూరు, మార్టూరు, ఇంకొల్లు, కొల్లూరు, వేమూరు, అద్దంకి, యద్దనపూడి, జె.పంగులూరు, బల్లికురవ, నిజాంపట్నం, కర్తపాలెంలో వర్షం కురుస్తోంది. కృష్ణా జిల్లా మచిలీపట్నం, ఉయ్యూరు, అవనిగడ్డలో ఈదరుగాలులతో వర్షం పడుతోంది. విశాఖపట్నంలోని పలు ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులు జలమయమయ్యాయి. అన్నమయ్య జిల్లాలోనూ వర్షం కురుస్తోంది. దీంతో ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ సెలవు ప్రకటించారు. అల్పపీడనం, తుఫాను ప్రభావంతో నెల్లూరు జిల్లాలో అర్ధరాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, జేసీ కార్తీక్ తీర ప్రాంతాలు, పెన్నా తీరంపై ప్రత్యేక దృష్టి సారించారు. మత్స్య కారులు సముద్రంలో చేపల వేటకి వెళ్ళరాదని హెచ్చరికలు జారీ చేశారు. వేటకి వెళ్లిన మత్స్యకారులు తిరిగి రావాలని ఆదేశించారు. బంగాళాఖాతంలో అల్పపీడనం, తుపాన్ ప్రజావంతో రానున్న మూడు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిందని కలెక్టర్ ఆనంద్ చెప్పారు. ఆదివారం ఆయన వెబెక్స్ ద్వారా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సోమవారం నుంచి బుధవారం వరకు మూడు రోజులపాటు జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాలు. తుఫాన్ వచ్చినట్లయితే ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోడా నికి అధికారులంతా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. పోలీసు, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు పెన్నా నది గట్లను పరిశీలించాలన్నారు. గట్లు బలహీనంగా ఉన్నా, గండ్లు పడే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పెన్నాకి వరద వస్తే నదీ పరివాహక ప్రాంతంలో ముంపునకు గురయ్యే గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. యజమానులతో మాట్లాడి బోట్లు, ఎక్స్కవేటర్లను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. వాటి తరలింపునకు వాహనాలను, మనుషులను సిద్ధంగా చేసుకోవాలన్నారు. ప్రాణనష్టంకాని, పశునష్టం కాని జరకుండా చూడాలన్నారు. నిత్యావసరాలు, ఆహార పదార్థాలు, పాలు, కూరగాయల వాహనాలు, పెట్రోలు, డీజిల్ సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. గ్రామాల్లోని తాగునీటి ట్యాంకుల్లో ముందుగా నీటిని నింపుకుని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. తీరప్రాంత గ్రామాల్లో టామ్ బామ్ ద్వారా, మైక్ల ద్వారా ప్రజలను అప్రమత్తం చేయాలని చెప్పారు. బారీ వర్షాలు సంభవిస్తే సురక్షిత ప్రాంతాలకు ప్రజలు చేరుకోవాల న్నారు. తీర ప్రాంతాల్లో పూరి గుడిసెలు, తాటాకు ఇళ్లలో ఉండే ప్రజలు పక్కా భవనాల్లోకి, తుపాన్ షెల్టర్లలోకి వెళ్లాలన్నారు. వైద్యశాలల్లో అత్యవసర మందులు, పాముకాటుకు మందులను అందుబాటులో ఉంచాలన్నారు. ఆర్ అండ్ బీ, విద్యుత్, ఇరిగేషన్ శాఖలతో పాటు ఇతర శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# ఉక్కిరిబిక్కి చేస్తున్న వైవిధ్య వాతావరణం



- **గ్లోబల్ వార్మింగ్, క్యుములోనింబస్ మేఘాల ప్రభావం**
- **అప్పుడే ఎండ..అప్పుడే వానల పరిస్థితి**
- **అడపాదడపా తప్పని కరెంట్ కోతలు**

హైదరాబాద్,అక్టోబరు 14(అక్షరంన్యూస్)

అక్టోబర్ నెలలో సాధారణంగా చలి ఉండాలి. కానీ ఇప్పుడు భిన్నమైన వాతావరణంతో ప్రజలు గందరగోళానికి గురవుతున్నారు. ఉక్కపోతులు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఉదయం ఎండలు దంచేస్తుంటే.. సాయంత్రం అడపాదడపా వర్షం కురుస్తుంది. ఆ వెంటనే చలి తీవ్రత ఉంటుంది. ఇక రాత్రి ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా విరుద్ధమైన వాతావరణంతో ప్రజలు సతమతమవుతున్నారు. ఇలాంటి వాతావరణం గతంలో ఎన్నడూ చూడలేదని స్థానికులు పేర్కొంటున్నారు. ఉదయం 7 నుంచే సూర్యుడు తన ప్రతాపం చూపుతున్నాడు. సాయంత్రం 5 వరకు ఎండ తీవ్రత ఉంటున్నది. ఎండ తీవ్రతతోపాటు ఉకపోత అధికంగా ఉంటుంది. ఈ వేడికి వృద్ధులు, చిన్న పిల్లలు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారు. ప్లలె, పట్టణం అనే తేడా లేకుండా.. ఇలాంటి వాతావరణం గత వారం రోజులుగా ఉంటున్నది. 20 నిమిషాలు బయట తిరిగితేనే.. త్వరగా డీహైడ్రేషన్‌కు గురై.. తొందరగా అలిసిపోతున్నారు. పట్టణాలతో పోలిస్తే గ్రామాల్లో ఈ పరిస్థితులు అధికంగా ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో గరిష్ఠ పగటి ఉష్ణోగ్రతలు 36 డిగ్రీల వరకు నమోదవుతున్నాయి.ఈ వేడి కారణంగా తాము పని చేసుకోలేకపోతున్నట్టు రైతులు వాపోతున్నారు. పంటలు చేతికొచ్చే సమయం కావడంతో ఇబ్బంది పడుతున్నారు. రాత్రంతా ఫ్యాన్లు, ఏసీలు తిరుగుతున్నా ఉకపోత నుంచి ఉపశమనం లభించడం లేదని ప్రజలు వాపోతున్నారు. గ్లోబల్‌వార్మింగ్‌కు తోడు క్యుములోనింబస్ మేఘాల ప్రభావంతో ఈ వైవిధ్యమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు అంటున్నారు. దీనికితోడు కరెంట్ కోతలు పెరిగాయి. గతంతో పోలిస్తే కరెంట్ కట్స్ నిత్యం కనిపిస్తున్నాయి. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా మాత్రం సాగడం లేదు. ఎసిలు, ఫ్యాన్లు లేకుండా గడపలేని పరిస్థితి వచ్చింది. కరెంట్ ఛార్జీలు కూడా పెరుగుతున్నాయి. విద్యుత్ వినియోగం కూడా పెరిగిందని అధికారులు కూడా అంచావేస్తున్నారు.

# పునర్వినియోగ రాకెట్ టెక్నాలజీ

**స్పేస్ ఎక్స్ అరుదైన ఘనత**



న్యూఢిల్లీ,అక్టోబరు 14అక్షరంన్యూస్)
ఎలన్ మస్క్ కంపెనీ స్పేస్ ఎక్స్ అరుదైన ఘనతను సాధించింది. నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్ బూస్టర్ తిరిగి లాంచ్‌ప్యాడ్ దగ్గరకే చేర్చి చరిత్ర సృష్టించింది. దీంతో రాకెట్ ప్రయోగ టెక్నాలజీలో గణనీయమైన విజయాన్ని నమోదు చేసుకుంది. అమెరికాలోని టెక్సాస్ నుండి నిర్వహించిన ఈ చారిత్రాత్మక టెస్ట్ ఫ్లైట్, పునర్వినియోగ రాకెట్ సాంకేతికతను అభివృద్ధి చేయడానికి, అంతరిక్ష పరిశోధనల్లో తన సత్తాను చాటుకుంది స్పేస్ ఎక్స్. అపోలో ప్రోగ్రాం సాటర్న్ కంటే రెట్టింపు శక్తి కలిగిన బూస్టర్ రాకెట్ తెల్లవారుజామున ఆకాశంలోకి నీలిరంగు జ్వాలలకు చిమ్ముతూ నేలపైకి దూసుకువచ్చింది. వ్యోమనౌకలో రోదసీలోకి వెళ్లిన అమెరికాకు చెందిన బూస్టర్ సేఫ్‌గా ల్యాండ్ అయ్యింది. నింగిలోకి దూసుకెళ్లిన రాకెట్ బూస్టర్ తిరిగి లాంచ్‌ప్యాడ్ దగ్గరకే చేర్చిన ఘనతను సాదించింది. ఆకాశం నుంచి వచ్చిన రాకెట్ బూస్టర్‌ను.. లాంచ్‌ప్యాడ్ దగ్గర ల్యాండ్ చేశారు సైంటిస్టులు. మనుషులను అంతరిక్షంలోకి పంపే ప్రక్రియలో ప్రయోగాలు నిర్వహిస్తున్న స్పేస్ ఎక్స్.. మరి సరికొత్త ప్రయోగంతో చరిత్ర సృష్టించింది. ఈ ప్రయోగం ద్వారా రాకెట్ నుంచి విడిపోయిన 71 మీటర్ల బూస్టర్, 30 నిమిషాల తర్వాత ప్రయోగించిన చోటుకే వచ్చి సేఫ్‌గా ల్యాండ్ అయ్యింది. ఇలాంటి ప్రయోగం సక్సెస్ కావడం ఇదే తొలిసారిరాకెట్ బూస్టర్లను తిరిగి రప్పించడం స్పేస్ ఎక్స్‌కు కొత్తేమీ కాదు. ఉపగ్రహాలు, వ్యోమగాములను కక్ష్యలో ప్రవేశపట్టిన తర్వాత భూమికి తిరిగొచ్చే ఫాల్కన్-9 రాకెట్లకు ఉండే బూస్టర్లను తొమ్మిదేళ్లుగా రికవరీ చేస్తూనే ఉంది. అయితే మహాసముద్రాల్లో ఏర్పాటు చేసిన తేలియాడే ప్లాట్ ఫామ్‌లమీద లేదా కాంక్రీట్ శ్లాబులపై ల్యాండ్ అయ్యేవి. కానీ ఇలా భూమి మీద ఏర్పాటు చేసిన స్ట్రక్చర్‌లో ల్యాండ్ కావడం మాత్రం ఇదే తొలిసారి.

## దసరా పండగతో పెరిగిన మద్యం అమ్మకాలు

**ఒక్కరోజే 200 కోట్ల అమ్మకాలు జరిగినట్లు వెల్లడి**



హైదరాబాద్,అక్టోబర్14(అక్షరంన్యూస్)
దసరా పండుగ నేపథ్యంలో తెలంగాణలో జోరుగా మద్యం అమ్మకాలు కొనసాగాయి. రాష్ట్రంలో దసరా మద్యం అమ్మకాలు రూ. 1100 కోట్లు దాటాయి. ఈ నెల 11న ఒక్కరోజే రూ.200.44 కోట్లు, 10న రూ.152 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. అక్టోబర్ 1 నుంచి 10 వరకు రూ.852.40 కోట్ల విలువైన మందు అమ్ముడైనట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. బార్లు, మద్యం దుకాణాలతో పాటుగా పబ్ లలోనూ అమ్మకాలు పెరిగాయి. దీంతో సర్కార్ ఖజానాకు.. మద్యం భారీగా ఆదాయం తెచ్చి పెట్టింది. మద్యం అమ్మకాల్లో ఎప్పటిలాగే హైదరాబాద్ అగ్రస్థానంలో నిలిచింది. ÷ూష్ట్రంలో 2 వేల 260 మద్యం దుకాణాలు, 1,171బార్లు, రెస్టారెంట్లు ఉన్నాయి. వీటితో పాటుగా పబ్బుల్లోనూ మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. దసరాకు ముందు నుంచే మొదలైన మద్యం కిక్కు శని, ఆదివారాల్లో పీక్స్‌కు చేరింది. సెప్టెంబర్ 30 వరకు 2 వేల 838 కోట్ల అమ్మకాలు జరగ్గా? అక్టోబర్ నెల ప్రారంభం నుంచి 11వ తేదీ వరకు రూ 1,100 కోట్ల మేర విలువైన 10 లక్షల 44వేల కేసుల మద్యం అమ్మకాలు జరిగినట్లు ఆబ్కారీ అధికారులు చెబుతున్నారు. 10 రోజులవ్యవధిలోనే 17 లక్షల 59 వేల బీర్లు అమ్ముడుపోయాయట. మద్యం అమ్మకాల్లో ఉమ్మడి రంగారెడ్డి టాప్‌లో ఉండగా ఉమ్మడి కరీంనగర్, నల్లగొండ, వరంగల్ జిల్లాలు తర్వాతి మూడు స్థానాల్లో ఉన్నాయి.

## రాగల ఐదురోజులు వర్షాలు

**వాతావరణకేంద్రం హెచ్చరిక**

హైదరాబాద్,అక్టోబర్14(అక్షరంన్యూస్)
: తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. పలుచోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు అవకాశం ఉందని పేర్కొంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని.. వాయువ్య దిశగా కదులుతూ మరింత బలంగా మారుతుందని పేర్కొంది. మంగళవారం ఉదయం వరకు మధ్యబంగాళాఖాతం వరకు చేరుతుందని చెప్పింది. ఆ తర్వాత రెండురోజుల్లో మరింత ముందుకు కదులుతూ పశ్చిమ వాయువ దశగా కదులుతూ తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఏపీ తీరాలకు చేరే అవకాశం ఉందని వెల్లడించింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలుపడుతాయని చెప్పింది. మంగళవారం నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, జనగాం, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వానలు కురుస్తాయని అంచనా వేసింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది.

# రాజకీయ సంస్కరణలతోనే సురాజ్యం సాధ్యం !

హైదరాబాద్ అక్టోబర్14 అక్షరంన్యూస్)
కోట్లాదిమందిని పేదరికం నుంచి విముక్తం చేసామని ప్రధాని మోడీ గత దశాబ్ద కాలంగా పదేపదే ప్రకటిస్తున్నారు. దేశం ఆర్థిక అభివృద్ధిలో దూసుకుని పోతోందని అంటున్నారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు వేరుగా ఉన్నాయి. వీటిని పట్టించుకోవడం లేదు. అంతెందుకు అంత్యోదయ అన్నయోజన కింద సరఫరా చేసే ఉచిత బియ్యం పథకాన్ని వచ్చే డిసెంబర్ వరకు పొడిగించారు. అంటే పేదరికం ఉన్నట్లా లేనట్లా అన్నది గమనించాలి. ధరలు దాడులు చేస్తుంటే.. మధ్యతరగతి వారు కూడా పేదలుగా మారుతున్నారు. ఉప్పులు పప్పులు, బియ్యం ధరలు పెరుగుతున్నా కేంద్ర రాష్ట్రాలు వీటి గురించి పట్టించుకోవడం లేదు. ధరలను అదుపు చేసే ప్రయత్నాలు చేయడం లేదు. ధాన్యం రాశులు కుప్పలుతెప్పలుగా మూలుగుతున్నా బియ్యం ధరలు అదుపు కావడం లేదు. కూరగయాల ధరలు విపరీతంగా పెరిగి పోతున్నాయి. పప్పులు, ఉల్లిగడ్డలు, నూనెల ధరలు కూడా అడ్డూ అదుపులేకుండా పెరుగుతున్నాయి. ధరలను అదుపు చేసే విషయంలో కేంద్రం కనీసంగా అయినా రాష్ట్రాలతో మాట్లాడడం లేదు. ఎంతసేపు రాజకీయాలు, ఎన్నికల గొడవ తప్ప ప్రజల అవస్థలు పట్టడం లేదు. రాజకీయ అవినీతి కారణంగా ప్రజల సమస్యలు పక్కకు పోతున్నాయి. అలాగే రాజకీయ నాయకుల అవినీతిపై తక్షణం విచారణ జరిగేలా చట్టాల్లో మార్పులు రావాలి. సామాన్యులకు ఎలా అయితే చట్టబద్ద విచారణ సాగి, శిక్షలు పడుతున్నాయో రాజకీయాల ను, పాలనను అడ్డం పెట్టుకుని కోట్లు గడిస్తున్న నాయకులకు కూడా అలాగే విచారణ జరగాలి. అందుకు తగ్గ కఠిన శిక్షలు పడాలి. ఇలాంటి సంస్కరణలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి. అక్రమంగా వేలకోట్లు సంపాదిస్తున్న వారంతా మహా నేతాలుగా చలామణి అవుతున్నారు. ఇకపోతే రాష్ట్రాల్లో అధికారంలో ఉండగా అవినీతికి పాల్పడిన నేతలను విచారించి కఠినచర్యలు తీసుకునే అధికారం కేంద్రప్రభుత్వానికి ఉండాలి. కేంద్రంలో అవినీతి జరిగితే కూడా నేతలను తక్షణం విచారించే రాజ్యాంగ వ్యవస్థ రావాలి. ఎప్పటికప్పుడు సంస్కరణలు చేసుకుంటూ.. రాజ్యాంగాన్ని సవరించుకుంటున్న మనం ఈ విషయంలో కూడా సవరణలకు పూనుకోవాలి. ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి రావడం వల్ల ఆయా నేతల కారణంగా ఎక్కువ శాతం అవినీతికి ఆస్కారం ఏర్పడింది. అలాంటి వారి పనిపట్టే చట్టబద్ద వ్యవస్థ ఉండాలి. రాజకీయ పార్టీల నేతల అవినీతిపై సత్వర విచారణకు సుప్రీం సూచించినా అడుగు ముందుకు పడడం లేదు. ఈ క్రమంలో రాజకీయ వ్యవస్థలో మార్పులు రావాల్సిన అవసరం ఉంది. భారత జనాభా 140 కోట్లకు చేరిన క్రమంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరడం లేదు. పెరుగుతున్న ప్రజల అవసరాలకు అనుగుణంగా పంటల ఉత్పత్తి పెంచాలి. జనాభా నియంత్రణ చర్యలు కఠినంగా అమలు చేయాలి. పాలకుల్లో మార్పులు రావడం లేదు కనుక ప్రజల్లో చైతన్యం రావాలి. ఒకే పార్టీలో ఉంటున్న కొందరు గుత్తాధిపత్యం చెలాయి స్తున్నారు. పాలనలో ఒక్కరే నిరంతరంగా ఉండే విధానం పోవాలి. పార్లమెంట్, అసెంబ్లీలకు ఒక్కరినే నిరంతరంగా ఎన్నుకునే విధానం కూడా మంచిది కాదు. ఇలా చేయడం వల్ల కొందరే అధికారాన్ని గుప్పిట్లో పెట్టుకుని పెత్తనం చెలాయిస్తున్నారు. ఐదేళ్ల కాలానికి ఎన్నికైతే మరో ఐదేళ్ల అధికారం కోసం మాత్రమే ఓటుబ్యాంక్ ప్రణాళికలు అమలు చేస్తున్నారు. ఈ క్రమంలో రాజకీయాల్లో రొటేషన్ పద్దతి రావాలి. అమెరికా తరహాలో కేవలం రెండు పర్యాయాలు మాత్రమే ఎన్నికల్లో పోటీచేసే విధానం రావాలి. ఒక్కరే ఏళ్లతరబడి ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా గెలవకుండా రెండు టర్మ్‌ల కాలాన్ని పరిగణించాలి. దానిని కూడా నాలుగేళ్లకే కుదించాలి. ఈ మేరకు రాజ్యాంగంలో సవరణలు రావాల్సి ఉంది. అప్పుడే యువతకు అవకాశం వస్తుంది. యువత రాజీకాయల్లోకి వస్తేనే మార్పులు కూడా వస్తాయి. ఎన్నికల్లో పోటీ చేసేవారికి అర్హతలను కూడా నిర్ణయించాలి. ఇలా అర్హతలు లేకపోవడం వల్లనే స్వాతంత్ర్యానంతరం ప్రజాస్వామ్య ఫలాలు అందరికీ అందడం లేదు. కొందరే పాలకులుగా ఉంటూ..ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తున్నారు. అందుకే 77 ఏళ్ల స్వాతంత్ర్యోత్సవంలో ఇంకా పేదలు పేదలుగానే ఉన్నారు. ఆకలి కోసం అలమటిస్తున్న వారు అలాగే ఉన్నారు. రాజకీయ నేతలు కూడా పేదల పేరు చెప్పి పబ్బం గడుపుకుంటున్నారు. ఇదంతా కూడా పాలకుల నిర్లక్ష్యంగానే చూడాలి. మనం వేసే ఓటు సక్రమంగా పనిచేస్తుందా లేదా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. రాజకీయ నేతలను నిలదీయాలి. గ్రామస్థాయిలో నిలదీతలను ప్రజలు అలవర్చుకోవాలి. మన ఓటును ఆయుధంగా చేసుకుని దేశాన్ని సక్రంగా ముందుకు తీసుకుని వెళుతున్నారా లేదా అన్న ఆలోచన చేయాలి. ఏదో ఓటేశామన్న నిర్లిప్త ధోరణి కారణంగా పాలకులు రాజకీయాలను వ్యాపారంగా మార్చుకుని, అధికారం చేతబట్టి శాసిస్తున్నారు. వారి కుటుంబాలను యావత్తూ రాజకీయాల్లోకి దింపి వ్యాపారాలు చేసుకుంటున్నారు. ప్రజలను ఓటుబ్యాంకుగా తయారుచేసుకుని వారిని మభ్యపెట్టడం అలవర్చుకున్నారు. ఎన్నికల అక్రమాల్లో ఆరితేరిన నేతలంతా పాలకులుగా పెత్తనం చెలాయిస్తున్నారు. ఓట్లను కొనుగోలు చేయడం ఎలాగో నేర్చుకున్నారు. తమకు అనుకూలమైన ఎన్నికల అధికారులను, పోలీస్ అధికారులను అడ్డం పెట్టుకుని ఓట్లను వేయించుకుని ఎన్నికవుతున్నారు. ఈ విధానం పోవాలంటే ఎన్నికల్లో భారీ సంస్కరణలు రావాలి. ఒక్కరే నిరంతరంగా సర్పంచ్ నుంచి ఎంపి వరకు ఎన్నికయ్యే పద్దతికి స్వస్తి పలకాలి. చట్టసభల్లో అమెరికా లాగా కేవలం రెండు పర్యాయాలు మాత్రమే పోటీచేసే అవకాశం మాత్రమే ఉండాలి. ఎంపి, లేదా ఎమ్మెల్యేగా గెలిచిన వారు రెండు టర్మ్‌లకు మించి పనిచేయకుండా చట్టబద్ద విధానం అమల్లోకి తీసుకుని రావాలి. అలాగే ఒక్కచోట నుంచి పోటీ చేసేలా కూడా మార్పులు రావాలి. జీవితాంతం ఒక్కరే ఎంపిగా లేదా ఎమ్మెల్యేగా ఉండే విధానం పోవాలి. దీనికి తక్షణ రాజ్యాంగ సవరణ అవసరం. దీనిపై ప్రజల్లో చైతన్యం వస్తే తప్ప వారు ప్రజల సమస్యలను చర్చించారు.కొందరు నాయకులు మాత్రమే నిరంతరంగా అధికారాన్ని అడ్డం పెట్టుకునే ఆగత్యం ఉండదు. అలాగే కుటుంబంలో ఒక్కరికి ఒకే పదవి అన్న విధానం కూడా రావాలి. వారసత్వ రాజకీయాలను అడ్డుకోవడానికి ఇది దోహద పడగలదు. దేశంలోని యువత, మేధావులు దీనిపై చర్చచేయాలి. రాజకీయ అవినీతిని నిరోధించేలా రాజ్యాంగ సంస్కరణలకు శ్రీకారం చుడితేనే మన ప్రజాస్టామ్యానికి అర్థం ఉంటుంది. మన ప్రజాస్వామ్యం బలపడుతుంది. ఇలాంటి విషయాల్లో ఎంతమేరకు సత్ఫలితాలు సాధించామో ప్రజలు,మేధావులు చర్చించావాల్సిన అవసరం ఇప్పుడు ఏర్పడింది. అలాగే కొందరే ఎల్లకాలం పాలకులుగా ఉండడంతో భారత పాలనా తీరులో మార్పు రావడంలేదు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పరిఢవిల్లుతున్నా అది కేవలం పాలకులకు మాత్రమే ఉపయోగపడుతోంది. ఈ రకమైన సంస్కరణలకు జనం ఉద్యమించాలి. అప్పుడే పార్లమెంటులో చట్టం రాగలదు.

# నగర ట్రాఫిక్ కష్టాలకు చెక్ పడేనా?

- **రోజురోజుకు పెరుగుతున్న వాహనాలు**
- **ట్రాఫిక్ రూల్స్ పాటించని వాహనదారులు**



హైదరాబాద్,అక్టోబరు 14అక్షరంన్యూస్)
హైదరాబాద్ నగరం విస్తరించడంతో పాటు, శివారు గ్రామాలు అన్నీ నగరంలో కలసిపోతున్నాయి. దీనికితోడు గ్రామాల్లో ఉపాధి లేక ప్రజలు బతుకుదెరువు కోసం పట్టణాలకు వలస వస్తున్నారు. దీనికితోడు టూ వీలర్, కార్లు తప్పనిసరిగా కొనుగోలు చేస్తున్నారు. వీటి ఉపయోగం పెరుగుతోంది. కరోనా తరవాత సొంత వాహనాల్లో వెళ్లడం అలవాటు చేసుకున్నారు. మెట్రో అందుబాటులోకి వచ్చినా ట్రాఫిక్ కష్టాలకు చెక్ పడడం లేదు. మరోవైపు హైదరాబాద్ నగరం విస్తరించడంతో పాటు, అందుకు మించి అన్నట్లుగా నిత్యం ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నాయి. నగర రోడ్లపై ప్రయాణం నరకాన్ని తలపిస్తోంది. ఓ గంటలో గమ్యం చేరుకుంటామన్న భరోసా కలగడం లేదు. పెరుగుతున్న జనాభా, వాహనాల సంఖ్యతో ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయలేక పోతున్నారు. దీనికితోడు ట్రాఫిక్ క్రమబద్దీకరణ విషయంలో పోలీసులు అలసత్వం కూడా తోడవుతోంది. దీంతో నిత్యం నగర జీవనం దుర్భరంగా మారుతోంది. అంబులెన్సులు కూడా పరుగెత్తలేని పరిస్థితి ఏర్పడింది. శని,ఆదివారాల్లో కదూఅ ట్రాఫిక్ తగ్గడం లేదు. మెహదీపట్నం నుంచి ఐటి కారిడార్‌కు వెళ్లాలంటేనే భయపడే పరిస్థితులు ఉన్నాయి. వేలాది ఐటీ కంపెనీలు.. రోజుకు సుమారు 15,20 లక్షల మంది వాహనదారులు రాకపోకలు సాగించే అత్యధిక రద్దీ ప్రాంతం.. కావడంతో ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ కష్టాలకు కొదువ లేదు. దీనికి చెక్ పెట్టడానికి సైబరాబాద్ పోలీసులు అనేక కార్యక్రమాలను చేపడుతు న్నారు. తాజాగా ఐటీ కంపెనీలు ఎక్కువగా ఉన్న, అత్యధికంగా వాహనాల రాకపోకలు సాగించే ముఖ్యమైన జంక్షన్‌ల వద్ద సిగ్నల్ ఫ్రీ, ట్రాఫిక్ ఫ్రీ జంక్షన్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పుడున్న రోడ్లను విస్తరించి, ప్రత్యేకంగా ఫ్రీ లెఫ్ట్ వెళ్లడానికి సరిపడా రోడ్లను విస్తరిస్తున్నారు. గచ్చిబౌలి ఐటీ జంక్షన్ వద్ద గచ్చిబౌలి పీఏఎస్ ఎంట్రెన్స్ నుంచి పోలీస్‌స్టేషన్‌లో పార్కింగ్ స్థలాన్ని తొలగించి ఐఐటీ జంక్షన్ వరకు అతిపెద్ద రోడ్డుగా విస్తరిస్తున్నారు. దాంతో సైబరాబాద్ సీపీ కార్యాలయం, ఓఆర్ఆర్ నుంచి గచ్చిబౌలి, ÷నాన్షియల్ డిస్టిక్ట్‌కు వెళ్లేవారు ఐఐటీ జంక్షన్ వద్ద సిగ్నల్ కోసం ఆగాల్సిన అవసరం లేకుండా ప్రత్యేక రోడ్డును నిర్మిస్తున్నారు. అంతేకాకుండా హెచ్‌సీయూ నుంచి వచ్చే ట్రాఫిక్ ఐఐటీ జంక్షన్ వద్ద ఆగకుండా లెఫ్ట్‌వెళ్లేవారు, నేరుగా వెళ్లేవారు సిగ్నల్ కోసం ఆగకుండా, జంక్షన్ వద్ద వాహనాలు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నారు. అంతేకాకుండా ÷నాన్షియల్ డిస్టిక్ట్ నుంచి రాయదుర్గం వైపు వెళ్లాలనుకునేవారు. ఐఐటీ వద్ద లెఫ్ట్ తీసుకొని, స్టేడియం వద్ద యూటర్న్ తీసుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా రాయదుర్గం నుంచి షేక్‌పేట ÷÷-లవోవర్ వరకు, ఐకియా నుంచి హైటెక్‌సిటీ వరకు అక్కడి నుంచి మాదాపూర్ యశోద ఆస్పత్రి వరకు సిగ్నల్ ఫ్రీ, ట్రాఫిక్ ఫ్రీ జంక్షన్‌లు అందించడానికి జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో శరవేగంగా అభివృద్ధి పనులు చేస్తున్నారు. బయోడైవర్సిటీ వద్ద సిగ్నల్ ఫ్రీ జంక్షన్ ఏర్పాటు చేసి ఎలా సక్సెస్ అయ్యారో ముఖ్యమైన జంక్షన్‌ల వద్ద అదే పద్ధతి కొనసాగించడానికి పోలీసులు కసరత్తు చేస్తున్నారు. మరో 20 రోజుల్లో సిగ్నల్ ఫ్రీ, ట్రాఫిక్ ఫ్రీ జంక్షన్‌లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్ నియంత్రణ, క్రమబద్ధీకరణ కు ఇప్పటికే హైరైజ్ కెమెరాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఎక్కడ ఏ చిన్న ట్రాఫిక్ జామ్ ఏర్పడినా, వాహనదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వెంటనే ట్రాఫిక్ పోలీసులకు తెలిసేలా కెమెరాలను సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పబ్లిక్ సేఫ్టీ ఇంటిగ్రేటెడ్ ఆపరేషన్ సెంటర్ (పీఎస్ ఐవోసీ)కి అనుసంధానం చేశారు. అక్కడి నుంచి సిబ్బంది ట్రాఫిక్‌ను మానిటరింగ్ చేస్తారు. ట్రాఫిక్ జాయింట్ సీపీ సైతం పరిస్థితిని సమీక్షించేలా ఆయన కార్యాలయానికి కనెక్ట్ చేశారు. ఇటీవల భారీ వర్షాలు వచ్చినప్పుడు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టి సక్సెస్ అయ్యారు. ఇప్పుడు సిగ్నల్ ఫ్రీ జంక్షన్‌ల ఏర్పాటు సైతం సత్ఫలితాలు ఇస్తాయని, ఎన్నాళ్లుగానో ఉన్న ఐటీ కారిడార్ ట్రాఫిక్ కష్టాలు తీరిపోతాయని సైబరాబాద్ ట్రాఫిక్ ఉన్నతాధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇకపోతే నగరంలోని కేబీఆర్ పార్క్ చుట్టూరా సిగ్నల్ ఫ్రీ ప్రయాణాలు సాగేలా అండర్‌పాస్‌లను ప్రభుత్వం

అందుబాటులోకి తీసుకొస్తున్నది. జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45 వైపు నుంచి కేబీఆర్ పార్కు ప్రధాన గేటు వైపు 740 మీటర్ల మేర అతిపెద్ద భూగర్భ మార్గం నిర్మించనున్నారు. దీంతో ఐటీ కారిడార్, ఫిల్మ్‌నగర్ వైపు నుంచి వచ్చే వాహనాలు జూబ్లీ చెక్‌పోస్ట్ కంటే ముందు ఉండే అండర్‌పాస్ నుంచి సిగ్నల్ చిక్కులు లేకుండా రాకపోకలు సాగించే వెసులుబాటు కలగనుంది. మూడు లేన్లుగా అండర్ పాస్ నిర్మాణానికి రూపకల్పన చేశారు. అలాగే సిగ్నల్ చిక్కులు లేకుండా జంక్షన్ల వారీగా బహుళ మార్గాలను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. వంతెనలు, అండర్‌పాస్‌ల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించారు. జూబ్లీ చెక్‌పోస్ట్ వద్ద మాత్రం రెండో లెవల్‌లో ఓ వంతెన ప్రతిపాదించారు. కేబీఆర్ పార్క్ మెయిన్ గేట్ చౌరస్తా వద్ద రూ.192 కోట్లతో రెండు అండర్‌పాస్‌లు, ఓ వంతెన ప్రతిపాదించారు. యూసుఫ్‌గూడ వైపు నుంచి వచ్చే వాహనాలు మూడు లేన్ల వంతెన నుంచి జూబ్లీచెక్‌పోస్ట్ వైపు వెళ్లనున్నాయి. జూబ్లీచెక్‌పోస్ట్ నుంచి వచ్చే వాహనాలు ఫ్రీ లెఫ్ట్ ద్వారా యూసుఫ్‌గూడ వైపు, కేన్సర్ ఆస్పత్రి వైపు వెళ్లాల్సిన వాహనాలు అండర్‌పాస్ వినియోగించాల్సి ఉంటుంది. జూబ్లీచెక్‌పోస్ట్ వద్ద రెండు వంతెనలు, ఓ అండర్‌పాస్ నిర్మించనున్నారు. ఇందుకు రూ.229 కోట్లు అవసరమని అంచనా వేశారు. కేబీఆర్ పార్క్ మెయిన్ గేట్ వైపు నుంచి జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ ?36 (పెద్దమ్మ గుడి వైపు) మూడు లేన్ల చొప్పున రెండు వైపులా వాహనాలు రాకపోకలు సాగించేందుకు ఆరు లేన్ల వంతెన అందుబాటులోకి రానుంది. రోడ్ నెంబర్?45 వైపు నుంచి కేబీఆర్ పార్క్ మెయిన్ గేట్ వైపు వెళ్లేందుకు మూడు లేన్ల అండర్‌పాస్, యూసుఫ్‌గూడ వైపు వాహనాల కోసం మరో అండర్‌పాస్ ప్రతిపాదించారు. కేన్సర్ ఆస్పత్రి చౌరస్తా వద్ద ఓ అండర్‌పాస్, ఓ వంతెనను రూ.83 కోట్లతో ప్రతిపాదించారు. కేబీఆర్ పార్క్ మెయిన్ గేట్ వైపు నుంచి వచ్చే వాహనాలు అండర్‌పాస్ నుంచి మహారాజ అగ్రసేన్ చౌరస్తా వైపు వెళ్తాయి. అగ్రసేన్ చౌరస్తా వైపు నుంచి వచ్చే వాహనాలు అండర్‌పాస్ నుంచి జర్నలిస్ట్ కాలనీ చౌరస్తా వైపు వెళ్లాల్సి ఉంటుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609